
# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**మహిళా సాధికారతకు ప్రతీక బ్రాహ్మణి**

**- అవార్డు అందుకోవడం అభినందనీయం**

**- మంత్రి మండిపల్లి**

4

## నేడు శంషాబాద్‌లోని

# కన్హా శాంతివనానికి సీఎం చంద్రబాబు



- **శాంతివనం అధ్యక్షుడు దాజీతో భేటీ కానున్న ముఖ్యమంత్రి**
- **సాయంత్రం విజయవాడలో అమరజీవి ఆత్మార్పణ దినం కార్యక్రమానికి సీఎం హాజరు**

అమరావతి (చైతన్యరథం): హైదరాబాద్ సమీపంలోని శంషాబాద్ మండలంలో ఉన్న కన్హా శాంతి వనాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం సందర్శించనున్నారు. సీఎం చంద్రబాబు హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసం నుంచి ఉదయం బయల్దేరి 11 గంటలకు కన్హా శాంతివనం చేరుకోనున్నారు. ఆశ్రమం అధ్యక్షులు కమలేష్ డి.పటేల్ దాజీతో ముఖ్యమంత్రి సమావేశమవుతారు. రెండు గంటల పాటు శాంతివనంలోని వెల్ నెస్, మెడిటేషన్ సెంటర్ సహా, యోగా కేంద్రాలను ముఖ్యమంత్రి తిలకిస్తారు. ట్రీ కన్జర్వేషన్ సెంటర్, రెయిన్ ఫారెస్ట్ కేంద్రం, మెడిటేషన్ సెంటర్, బయోచార్ కేంద్రం, పుల్లెల గోపీచంద్ స్టేడియంతో పాటు హార్ట్‌ఫుల్ నెస్ ఇంటర్నేషనల్ స్కూల్‌ను సీఎం సందర్శిస్తారు. అనంతరం శాంతివనం వ్యవస్థాపకులు దాజీ నివాసానికి వెళతారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో మొత్తం 1400 ఎకరాల్లో కన్హా శాంతి వనాన్ని శ్రీరామచంద్ర మిషన్ అభివృద్ధి చేసింది. ఈ ఆశ్రమంలో ప్రపంచంలోనే అతిపెద్ద మెడిటేషన్ సెంటర్ ఉంది. 8 లక్షలకు పైగా వివిధ జాతుల వృక్షాలతో బయోడైవర్సిటీ కేంద్రంగా ఈ ఆశ్రమం పెద్దఎత్తున పర్యాటకుల్ని ఆకర్షిస్తోంది. మానవ వనరుల్ని గ్లోబల్ లీడర్లుగా తయారు చేసేందుకు అధ్యక్షులు దాజీ నేతృత్వంలో హార్ట్‌ఫుల్ నెస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ లీడర్షిప్‌ను ఈ ఆశ్రమం నిర్వహిస్తోంది. కౌశలం పేరిట శిక్షణా కార్యక్రమాలను చేపడుతోంది. కన్హా శాంతివనంలోని యోగా, మెడిటేషన్, వెల్‌నెస్ సెంటర్లతో పాటు సుస్థిర వ్యవసాయ క్షేత్రాన్ని కూడా ముఖ్యమంత్రి సందర్శించనున్నారు.

అనంతరం సీఎం చంద్రబాబు హెలికాప్టర్లో బయల్దేరి అమరావతికి తిరిగి రానున్నారు. మధ్యాహ్నం సచివాలయంలో అధికారులతో వేర్వేరు సమీక్షల్లో పాల్గొంటారు. సోమవారం సాయంత్రం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్రప్రభుత్వం నిర్వహిస్తున్న అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినం కార్యక్రమానికి హాజరు కానున్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయనను స్మరించుకునేందుకు ఆత్మార్పణ దినం కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తోంది.

## బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బీహార్ మంత్రి నితిన్ నబిన్

**- సీఎం చంద్రబాబు అభినందనలు**



అమరావతి (చైతన్యరథం): బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన నితిన్ నబిన్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఆయన పదవీకాలం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ఎక్స్‌లో సీఎం పోస్ట్ చేశారు. బీజేపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా బీహార్ మంత్రి నితిన్ నబీన్‌ను నియమిస్తూ పార్టీ పార్లమెంటరీ బోర్డు ఆదివారం నిర్ణయం తీసుకుంది. ఈ నియామకం వెంటనే అమల్లోకి వస్తుందని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. బీహార్ లోని బాంకీపుర్ అసెంబ్లీ స్థానం నుంచి నితిన్ నబీన్ వరుసగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. రహదారుల నిర్మాణశాఖ మంత్రిగా ఉన్నారు.



*ప్రముఖ జర్నలిస్టు ఐ.వెంకట్రావు రాసిన ‘ ఏ టేల్ ఆఫ్ టూ స్టేట్స్’ పుస్తకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆదివారం ఆవిష్కరించారు. ‘విలీనం-విభజన’ పేరిట ఎన్.అనురాధ తెలుగులోకి అనువదించిన పుస్తకాన్ని కూడా సీఎం ఆవిష్కరించారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల విలీనం, విభజన అంశాలతో పాటు రెండు రాష్ట్రాలను పాలించిన 22 మంది ముఖ్యమంత్రుల పాలనా కాలాన్ని కూడా ఈ పుస్తకంలో ప్రస్తావించారు. పరిశోధకులకు, భవిష్యత్ తరాలకు ఈ పుస్తకం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. పుస్తకాన్ని తెలుగులోకి అనువదించిన అనురాధను ముఖ్యమంత్రి అభినందించారు.*

## నారా బ్రాహ్మణికి ప్రతిష్టాత్మక పురస్కారం

**- ‘బీటీ మోస్ట్ పవర్‌ఫుల్ విమెన్’ అవార్డుకు ఎంపిక**



అమరావతి (చైతన్యరథం): భారతీయ వ్యాపార రంగంలో విశేష ప్రభావాన్ని చూపుతున్న నాయకత్వానికి దక్కే అత్యున్నత పురస్కారం, ‘బిజినెస్ టుడే మోస్ట్ పవర్‌ఫుల్ విమెన్ ఇన్ బిజినెస్ (BT MPW) 2025’ అవార్డును హెరిటేజ్ ఫుడ్స్ (HFL) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి గెలుచుకున్నారు. BT MPW 2025 అవార్డ్స్‌లో ఆమెను విజేతగా ప్రకటించడం, తెలుగు రాష్ట్రాల కార్పొరేట్ రంగానికి దక్కిన అరుదైన గుర్తింపు. దేశంలో భారీ వ్యాపార సంస్థల్ని అత్యంత సమర్ధవంతంగా నడిపే మహిళలకు ఈ అవార్డు ఇస్తుంటారు. స్టాన్‌ఫోర్డ్ బిజినెస్ స్కూల్ పూర్వ విద్యార్థిని అయిన బ్రాహ్మణి, హెరిటేజ్ ఫుడ్స్‌లో కేవలం వారసత్వ బాధ్యతలకు పరిమితం కాకుండా, సంస్థను ఆధునిక, లాభదాయకమైన ‘వేల్యూ-యాడెడ్ డెయిరీ పోర్ట్‌ఫోలియో’ వైపు నడిపించడంలో కీలక పాత్ర పోషించారు. సంప్రదాయ డెయిరీ వ్యాపారాన్ని మార్కెట్ అవసరాలకు అనుగుణంగా మారుస్తూ, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించారు. వ్యాపారంతో పాటు సామాజిక అంశాలపై బ్రాహ్మణికి ఉన్న నిబద్ధత ఈ అవార్డుకు ప్రధాన కారణమైంది.

బిజినెస్ టుడే నిర్వహించిన ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం ప్రధాన భాగస్వామిగా వ్యవహరించింది. దీంతో పాటు, ప్రముఖ సంస్థలు స్టాక్ ఎక్స్ఛేంజ్, ఎస్బీఐ, తదితర సంస్థలు ఈ కార్యక్రమ నిర్వహణకు తమ వంతు సహకారాన్ని అందించాయి. భారతదేశ వ్యాపార ప్రపంచంలో రాబోయే తరానికి ఆదర్శంగా నిలుస్తున్న నారా బ్రాహ్మణి విజయం, తెలుగు ప్రతిభకు దక్కిన గౌరవం.

# సనాతన హైందవధర్మం మీసం మెలేసింది



**- అఖండ భారత బ్లాక్‌బస్టర్ సెలబ్రేషన్స్‌లో బాలకృష్ణ**

**- ప్రధాని మోదీ కోసం ఢిల్లీలో స్పెషల్ షో: బోయపాటి**

మనిషే దేవుడు అయితే ఎలా ఉంటుందో అదే ‘అఖండ-2’ సినిమా. ఇది తెలుగు సినిమా మాత్రమే కాదు. ఇది ప్రపంచ సినిమా. దేశదేశాల్లోని ప్రేక్షకులు ఈ సినిమా అద్భుతమని అంటున్నారు. ఇందులో ప్రతి డైలాగ్ ఒక ఆణిముత్యం. ప్రతి సీన్‌లో ఉద్వేగం, ఉత్తేజ ప్రకంపనలు అంటున్నారు. సినిమా అంత గొప్ప మాధ్యమం మరొకటి లేదు. దాన్ని సరిగ్గా వాడుకోవాలి. సినిమా అంటే అన్నీ ఉండాలి. కానీ, అవి ఎంతవరకు వాడుకోవాలి అనేది తెలిసి ఉండాలి. ఇలాంటి గొప్ప సినిమా మాకు అందించినందుకు బోయపాటికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఈ విజయం నా ఒక్కడిదే కాదు..అందరి శ్రమ, కృషి ఉంది. ఈ సినిమా కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి నా కృతజ్ఞతలు

**- నందమూరి బాలకృష్ణ**

### జగన్ అరాచక పాలనలో.. ఏటిగట్లను గాలికొదిలేశారు

**- కూటమి ప్రభుత్వంలో జోరుగా గట్ల పటిష్టత పనులు**

**- మంత్రి రామానాయుడు వెల్లడి**

**- చించినాడలో రూ.8.93 కోట్లతో ఏటిగట్టు పనులకు శంకుస్థాపన**

2

### నరరూప రాక్షసులకు జగన్‌రెడ్డి అండ

**- పిన్నెల్లి అరాచకాలు రాష్ట్ర ప్రజలు చూశారు**

**- అక్రమ కేసులంటూ డైవర్షన్ రాజకీయాలు సిగ్గుచేటు**

**- మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి ధ్వజం**

4

### బొత్స దిగజారుడు వ్యాఖ్యలు సిగ్గుచేటు

**- ఒక్క ప్రాజెక్టు నిర్మించారా.. ఒక్క పరిశ్రమ తెచ్చారా?**

**- రాష్ట్రాన్ని అప్పులమయం చేసిన జగన్‌రెడ్డి**

**- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**

3

# సనాతన హైందవ ధర్మం మీసం మెలేసింది

**- అఖండ భారత బ్లాక్‌బస్టర్ సెలబ్రేషన్స్‌లో బాలకృష్ణ**
**- ప్రధాని మోదీ కోసం ఢిల్లీలో స్పెషల్ షో: బోయపాటి**

హైదరాబాద్ (చైతన్యరథం): సినిమా ఎప్పుడొచ్చిందని కాదు, దాని ప్రభావం సమాజంపై ఎంతగా ఉందన్నదే ముఖ్యమని అగ్ర కథానాయకుడు నందమూరి బాలకృష్ణ అన్నారు. ప్రకృతి, పిల్లల జోలికొస్తే దేవుడు ఏం చేస్తాడో 'అఖండ'లో చూపించాం. మనిషే దేవుడు అయితే ఎలా ఉంటుందో 'అఖండ-2'లో చూపించామన్నారు. ఆయన కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందిన చిత్రం అఖండ-2. ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది. ఈ సందర్భంగా చిత్ర బృందం 'అఖండ భారత బ్లాక్‌బస్టర్ సెలబ్రేషన్స్' పేరుతో ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన విజయోత్సవ కార్యక్రమంలో బాలకృష్ణ మాట్లాడారు.

**నన్ను చూసుకునే నాకు పొగరు..**

అందరూ మహానుభావులు కాలేరు. ఒక పని కోసం భగవంతుడు కొంతమందిని ఎంచుకుంటాడు. ఈ సినిమా చూసి, 'సనాతన హైందవ ధర్మం మీసం మెలేసింది' అని అందరూ అంటున్నారు. మంత్రోచ్ఛారణ, వేదం, మన భారత దేశపు మూలాలు, మన ధర్మం, మన గర్వం, మన తేజస్సు కలగలిపిన సినిమా 'అఖండ2'. ఈ మూవీలో ఒక్కో డైలాగ్ ఆణిముత్యం. ప్రతి సన్నివేశం ఒక ఉద్వేగం, ఉత్తేజ ప్రకంపనం. ఈ రోజు నాకు గర్వంగా ఉంది. ఇది వరుసగా ఐదో సినిమా .. త్వరలో ఆరోది



రాబోతుంది. చరిత్రలో చాలామంది ఉంటారు. సృష్టించిన చరిత్రను మళ్లీ మళ్లీ తిరగరాసి తిరిగి చరిత్ర సృష్టించేది ఒక్కరే. అది ఒక శక్తి. ఎవరిని చూసుకుని రా బాలకృష్ణకు అంత పొగరు అని చాలా మంది అంటారు. నన్ను చూసుకునే నాకు పదునైన పొగరు. నా వ్యక్తిత్వమే నన్ను ఉసిగొలిపే విప్లవం. నన్ను నేను తెలుసుకోవడమే నాకు తెలిసిన గొప్ప విద్య. అంతా ఆ పరమేశ్వరుడి దయ అని బాలకృష్ణ అన్నారు.

**ప్రేక్షక దేవుళ్లకు ధన్యవాదాలు..**

సినిమా, సంగీతం ద్వారానే నాకు ఉత్సాహం కలుగుతుంది. నా వృత్తే నా దైవం. ఇది తెలుగు సినిమా మాత్రమే కాదు. ఇది ప్రపంచ సినిమా. ఎక్కడ చూసినా యుద్ధాలు, ఆకలి చావులు. మనలో మనం సృష్టించుకున్న విభేదాలు కనపడుతున్నాయి. మనం బ్యాట్‌మ్యాన్, సూపర్ మ్యాన్ గురించి మాట్లాడుకుంటాం. నాన్న ఎన్టీఆర్ చేసిన పౌరాణిక సినిమాలు చూస్తాం. ఇది కూడా అలాంటి సినిమానే. సినిమా విజయం సాధిస్తే, అది కేవలం నా ఒక్కడి వల్లే వచ్చింది కాదు. ఎంతో మంది కృషి, శ్రమ ఉంది. ఈ సినిమా కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ, ఇంతటి విజయాన్ని అందించిన ప్రేక్షక దేవుళ్లకు ధన్యవాదాలు తెలుపుతున్నా. అందరూ కుటుంబ సమేతంగా అఖండ 2 ని వీక్షించండని బాలయ్య కోరారు.

**ప్రధాని మోదీ కోసం స్పెషల్ షో: బోయపాటి**

దర్శకుడు బోయపాటి శ్రీను మాట్లాడుతూ.. భారతదేశం ధర్మానికి గ్రంథాలయం.. ధర్మానికి తల్లి వేరులాంటిదన్నారు. దాన్ని నమ్మిన దేశాలు ఒకలా ఉంటే, నమ్మనివి మరోలా ఉన్నాయి. 'ఒక మనిషి అనుకుంటే గెలవవచ్చు. ఓడవచ్చు.. కానీ, దేవుడు అనుకుంటే గెలుపే ఉంటుంది. ఆ విజయమే ఈ సినిమా. ఇది దేవుడి సంకల్పం. దాన్ని మీరు అద్భుతంగా ఆదరించారు. అడ్డంకులు వస్తే దేవుడే చూసుకుంటాడు. ఈ విజయానికి కారణమైన ప్రేక్షకులకు ధన్యవాదాలు. 'అఖండ-2'ను 3 డీ లోనూ తీశాం. అదొక కొత్త అనుభూతిని ఇస్తుంది. అందరూ ప్రయత్నించండి. సంగీత దర్శకుడు తమన్ చెప్పినట్లు ప్రతి ఒక్కరూ బాగుండాలి. తెలుగు సినీ పరిశ్రమ అంతా ఒక వేదికపైకి వద్దాం.బయటవాళ్లు చూసి వేరేలా అనుకునేలా చేసుకోవద్దు. త్వరలో ఢిల్లీలో అఖండ 2 ప్రదర్శన ఏర్పాటు చేస్తు న్నాం. అఖండ 2షోను ప్రధాని మోదీ చూడబోతున్నారని బోయపాటి తెలిపారు.

జగన్ అరాచక పాలనలో..

# ఏటిగట్లను గాలికొదిలేశారు

- కూటమి ప్రభుత్వంలో జోరుగా గట్ల పటిష్టత పనులు
- మంత్రి రామానాయుడు వెల్లడి
- చించినాడలో రూ.8.93 కోట్లతో ఏటిగట్టు పనులకు శంకుస్థాపన

పాలకొల్లు (చైతన్యరథం): వైసీపీ ఐదేళ్ల అరాచక పాలనలో గోదావరి ఏటిగట్ల పటిష్టత గురించి పట్టించుకోలేదని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు విమర్శించారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గం యలమంచిలి మండలం చించినాడ గ్రామంలో 8.93 కోట్లతో గోదావరి ఏటిగట్టు పటిష్టం చేసే పనులకు కూటమి నాయకులతో కలిసి ఆదివారం మంత్రి శంకుస్థాపన చేశారు. ముందుగా మంత్రి రామానాయుడుకు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి రామానాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లో గోదావరి ఏటిగట్టు పనులకు రూ.17 కోట్లు నిధులు తీసుకువచ్చానని, ఇప్పటికే సగం పనులు పూర్తయ్యాయని మంత్రి రామానాయుడు తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వంలో మొదటిసారిగా ఎమ్మెల్యే అయినప్పుడు బూరుగుపల్లి వద్ద ఏటిగట్టు ప్రమాదకరంగా ఉంటే రూ.6 కోట్లు తీసుకువచ్చి గ్రోయిన్స్ నిర్మాణం చేపట్టామన్నారు. అయితే గత వైసీపీ ప్రభుత్వంలో గోదావరికి వరదలు వచ్చినప్పుడు పరివాహక గ్రామాలకు చెందిన యువతతో కలిసి గోదావరి ఏటిగట్టుకు గండి పడకుండా రాత్రింబవళ్లు కాపలా కాసి కాపాడుకున్నామన్నారు. ఆనాడు మంత్రులు వచ్చారు... చూశారు వెళ్లారు.. కానీ ఒక్క రూపాయి నిధులు రాలేదన్నారు. చించినాడ ఏటిగట్టు వద్ద 70 సంవత్సరాల క్రితం దళితులకు ఇచ్చిన భూముల్లో మట్టిని వైసీపీ నాయకులు కొల్లగొడితే 15 రోజులు పాటు దళితులతో కలిసి



పోరాటంలో పాల్గొన్నానని, ఒకరోజు రాత్రంతా ఏటిగట్టు వద్ద, మరొక రోజు రాత్రి దళిత వాడలో నిద్రించానని మంత్రి గుర్తు చేశారు. ఆనాడు దళితులతో పాటు తనపై కూడా ఏడెనిమిది కేసులు పెట్టి ఇతర ప్రాంతాల్లోని పోలీస్ స్టేషన్‌లకు తిప్పి వేధించారన్నారు. నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే దళితుల భూములకు ఆన్‌లైన్ చేసి విద్యుత్ సౌకర్యంతో పాటు అన్ని మౌలిక వసతులు కల్పించామన్నారు. కూటమి ప్రభుత్వంలో టీడీపీ, జనసేన బీజేపీ నాయకులు.. అంబేద్కర్ వారసులుగా పని చేస్తారని మంత్రి రామానాయుడు తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం దిశగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించాలని మంత్రి రామానాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో చించినాడ సొసైటీ అధ్యక్షులు రుద్రరాజు సత్యనారాయణ రాజు, సర్పంచ్ రాజామణి, ఎంపీపీ ధనలక్ష్మి, కూటమి నాయకులు మామిడిశెట్టి పెద్దిరాజు, ఉన్నమట్ల కబర్ధి, కొడవటి వరబాబు, బోనం నాని, ఆరిమిల్లి చిన్ని, బొప్పన హరికిషోర్, కడలి గోపి, పీతల శ్రీనివాస్, తాళ్ల నాగరాజు, రుద్రరాజు పెద్ద వర్మ, చిన్న వర్మ, ప్రసాద్ వర్మ, బోసు, డానియేలు, మల్లుల చిట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చూపితే కఠిన చర్యలు

**- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత స్పష్టీకరణ**
**- సత్యసాయి జిల్లా ఓడీ చెరువు మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై ఆరా**
**- గాయపడిన ఇద్దరు ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం**



అమరావతి (చైతన్యరథం): శ్రీసత్యసాయి జిల్లా ఓడీ చెరువు మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఇద్దరు ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్‌తో మంత్రి ఫోన్‌లో మాట్లాడుతూ, హాస్టల్‌లో ఉండాల్సిన విద్యార్థులు రోడ్డు పైకి రావడానికి కారణాలు తెలుసుకుని బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు ఆమె ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజ వర్గం ఓడీ చెరువు మండల కేంద్రంలో సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ విద్యార్థులు లక్ష్మీనరసింహా (తొమ్మిదో తరగతి), భార్గవ్ (ఎనిమిదో తరగతి) సమీపంలోని బైపాస్ రోడ్డులో అయ్యప్ప స్వాములు ఏర్పాటు చేసుకున్న మండపానికి ప్రసాదం కోసం వంట పాత్రలతో వెళ్లారన్నారు. అదే సమయంలో ఎదురుగా వస్తున్న కారు ఇద్దరు విద్యార్థులను బలంగా ఢీ కొట్టగా.. ఈ ప్రమాదంలో లక్ష్మీ నరసింహా తలకు బలమైన గాయం కావడంతో అనంతపురం జిల్లా ఆసుపత్రికి తరలించారన్నారు. మరో విద్యార్థి భార్గవ్‌కు కదిరి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స అందజేస్తున్నారని తెలిపారు. ప్రమాద ఘటనపై జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్‌తో ఫోన్‌లో మాట్లాడి, విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని చెప్పామన్నారు. వంట పాత్రలిచ్చి ప్రసాదం ఎవరు తీసుకు రమ్మనారో తెలుసుకుని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హాస్టల్‌లో ఉండాల్సిన విద్యార్థులు రోడ్డుపైకి ఎందుకొచ్చారని డీఎస్సీడబ్ల్యూవో రెడ్డి బాలాజీని మంత్రి ఫోన్‌లో ప్రశ్నించారు. తక్షణమే గాయడిన విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారమందించాలని, ప్రమాదానికి కారణమైన వాహనాన్ని సీజ్ చేసి, డ్రైవర్‌పై కేసు నమోదు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల సంక్షేమం పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, సంబంధిత హాస్టల్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి సవిత స్పష్టం చేశారు.

# అవుకు రిజర్వాయర్ లీకేజీలు అరికడతాం

**ఎన్ని నిధులు ఖర్చుచేసేందుకైనా సిద్ధం: మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి**

నంద్యాల (చైతన్యరథం): అవుకు రిజర్వాయర్ లీకేజీ అరికట్టడానికి ఎంతమొత్తంలో నిధులు ఖర్చు చేయడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి బీసీ జనార్దనరెడ్డి స్పష్టం చేశారు. నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గంలోని అవుకు జలాశయాన్ని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. అవుకు రిజర్వాయర్ రివిట్మెంటు పనుల్లో లీకేజీలకు ఆస్కారం లేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జలాశయం రివిట్మెంట్ మరమ్మత్తు పనులను ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. భవిష్యత్తులో లీకేజ్ సమస్య ఉత్పన్నం కాకుండా పూర్తిస్థాయిలో పరిశీలించి, మరమ్మత్తు పనులు చేపట్టాలని సూచించారు. మరమ్మత్తు పనులకు నిధులు సరిపోకపోతే ప్రభుత్వంతో మాట్లాడి అదనపు నిధులు తీసుకొస్తామన్నారు. మరమ్మత్తుల పనుల నాణ్యత ప్రమాణాల విషయంలో ఎలాంటి లోటుపాట్లకు తావివ్వరాదని ఆదేశించారు. అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూ ఇప్పటికే దాదాపు రూ. కోటి నిధులు విడుదల చేసి పనులు ప్రారంభించామని తెలిపారు. రాబోయే 15 - 20 రోజుల్లో ఈ పనులు



పూర్తి చేస్తాం. లీకేజీలను పూర్తిస్థాయిలో గుర్తించేందుకు నీటి లోపల ఇద్దరు నిపుణులు పనిచేస్తూ వాటిని గుర్తించి.. లీకేజీలు నిర్ధారణ అయిన తర్వాత కాంక్రీట్‌తో ఫిల్ చేస్తున్నారు. గత పదిహేనేళ్లుగా చిన్న చిన్న లీకేజీలు ఉన్నమాట వాస్తవం.. నాడు ఈ లీకేజీలపై దృష్టి పెట్టకపోవడం వల్ల నేడు పరిస్థితి ప్రమాదకరంగా మారింది. దీంతో భారీ ప్రమాదం పొంచి ఉందని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇది ప్రజల భద్రతకు సంబంధించిన అంశం. లీకేజీలను పూర్తి స్థాయిలో అరికడతాం. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం ఎంత మాత్రం లేదు. ఇంకా వేరే లీకేజీలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో కూడా పరిశీలిస్తున్నాం. రిజర్వాయర్ కట్ట కూడా కొద్దిగా కుంగిన క్రమంలో నెలాఖరులోపు దాన్ని బలోపేతం చేస్తాం. ఈ లీకేజీలను అశ్రద్ధ చేయకూడదనే ఉద్దేశంతో ఇప్పటికే నేను రెండుసార్లు స్వయంగా వచ్చి పర్యవేక్షించాను. ఏపీ టూరిజం శాఖ ఆధ్వర్యంలో అవుకు రిజర్వాయర్ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతాం. గతంలో అవుకు రిజర్వాయర్‌లో బోటు ప్రమాదం జరిగినా, అప్పటి వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఈ ప్రాంతం నిర్లక్ష్యానికి గురైన మాట వాస్తవం. ఇకముందు అవుకు రిజర్వాయర్ లీకేజీల విషయంలో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. పర్యాటకంగా అభివృద్ధి చేసే విషయంలోనూ ప్రణాళికలు రూపొందిస్తున్నామని మంత్రి జనార్దన్ రెడ్డి చెప్పారు.

# బొత్స దిగజారుడు వ్యాఖ్యలు సిగ్గుచేటు

- ఒక్క ప్రాజెక్టు నిర్మించారా..ఒక్క పరిశ్రమనైనా కట్టారా?
- జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని అప్పులమయం చేసివెళ్లారు
- దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ధ్వజం

నెల్లూరు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంతో దూసుకుపోతోందని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. కర్నూలులో దేవాదాయ శాఖ జోనల్ కార్యాలయం ప్రారంభించారు. బొత్స సత్యనారాయణ, కన్నబాబు వ్యాఖ్యలు హాస్యాస్పదం. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 18 నెలల కాలంలో జరు గుతున్న అభివృద్ధి బొత్సకు కనిపించకపోవడం సిగ్గుచేటు. వైసీపీ హయాంలో అభివృద్ధి చేశామని... కూటమి ప్రభుత్వం వచ్చాక అప్పులు మిగిలాయంటూ వారు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని మండిపడ్డారు. ఈ ఏడాదిన్నర కాలంలో రాష్ట్రానికి రాజ ధాని, రోడ్లు, సంక్షేమ పథకాలు, పారిశ్రామిక రంగం, విద్యా సంస్థలు తెస్తూ ఐటీ రంగం తెస్తూ అభివృద్ధి చేస్తూ ఉంటే..అర్థం పర్థం లేని మాటలు



వైసీపీ నాయకులు మాట్లాడుతున్నారు. గడిచిన ఐదేళ్లలో వైసీపీ పాలన అప్పులమయం. ఒక్క ప్రాజెక్టు నిర్మాణమైన చేశారా? ఒక్క రోడ్డు నిర్మాణమైన చేశారా? ఒక్క పరిశ్రమైనా కట్టారా? అని ప్రశ్నించారు. ప్రజలకు సుపరిపాలన అందించే దిశగా కూటమి ప్రభుత్వం ప్రతిక్షణం పనిచేస్తుందని స్పష్టం చేశారు. జగన్‌రెడ్డి చేసిన అప్పులు తీర్చడానికి మాకు సమ యం సరిపోతుంది. జగన్ చేసిన అప్పులకు వడ్డీలు కడుతూ.. కూటమి ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేస్తుంది. మేమేదో రాష్ట్రాన్ని అప్పుల వైపు తీసుకెళుతున్నామని వైసీపీ నేతలు గగ్గోలు పెట్టడం హాస్యాస్పదంగా ఉందని వ్యాఖ్యానించారు.

### ప్రాజెక్టు కొట్టుకుపోతేనే దిక్కులేదు

రాష్ట్ర పునర్ నిర్మాణం వైపు ప్రతి క్షణం, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటూ ముందుకు తీసుకువెళుతున్నామని తెలిపా రు. జగన్‌రెడ్డి ఐదేళ్ల అరాచక పాలనలో ఒక్క కొత్త కంపెనీ వచ్చిన దాఖలా లేదు. ఒక ఉద్యోగం తెచ్చిన దాఖలా లేవు? ఒక బ్యారేజీ కట్టిన దాఖలా లేదు. సొంత జిల్లాలో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకు పోయి వరద నీరు అంతా నెల్లూరు జిల్లా సోమశిల ప్రాజెక్టుపైన ప్రవాహం పడితే కట్టడి చేసేందుకు గేట్లు ఏర్పాటు చేయలేని అసమర్థ ప్రభుత్వం అప్పటి వైసీపీ ప్రభుత్వం. నీ సొంత జిల్లాలో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోతే దిక్కులేదు నువ్వా మా పాలన గురించి ప్రశ్నించేది? అని ధ్వజమెత్తారు. తాము సోమశిల ప్రాజె క్టు పనులు పూర్తి చేయడానికి సిద్ధంగా ఉన్నాం. మీ హయాంలో తెచ్చిన అప్పులు మీ సొంత ఖాతాలోకి వెళితే ఈరోజు అప్పుల రాష్ట్రంగా ఉన్న ఏపీని అభివృద్ధి చేయడానికి తక్కువ వడ్డీతో డబ్బులు తీసుకొస్తున్నామని తెలిపారు. కూటమి పాలనలో మేము నిబద్ధతతో నిజాయితీగా పనిచేస్తూ ముందుకు వెళుతున్నాం. కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో అభివృద్ధి చేస్తూ ఆంధ్రప్రదేశ్‌ను పురోగతివైపు తీసుకువెళుతున్నాం. కేంద్ర ప్రభుత్వం గడిచిన ఐదేళ్లలో 10 వేల కోట్లు ఇస్తే... ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా సొంత అవసరాలకు వాడుకున్న అసమర్థ ప్రభుత్వం జగన్‌రెడ్డి ప్రభుత్వం. నేడు ఒకవైపు చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, నారా లోకేష్ కేంద్ర ప్రభుత్వ పెద్దలను పదేపదే కలిసి ఏపీలో పెట్టుబడులు పెట్టాలని, అభివృద్ధికి సహ కరించాలని, రద్దు చేసిన పది వేల కోట్లు ఇవ్వాలని అడిగి పనులు ప్రారంభం చేస్తున్నారని తెలిపారు.

### వైసీపీ నాయకులతో మాకు పోటీనా?

పదివేల కోట్లు నిర్లక్ష్యంగా వదిలేసిన జగన్‌ది అజ్ఞానం అనుకోవాలా? అసమర్థత అనుకోవాలా? చేతకానితనం అనుకోవా లా? అహంకారం అనుకోవాలా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగుల విషయంలో, పెన్షనర్ల విషయంలో వైసీపీ ప్రభుత్వం గాలికి వదిలేసింది. ఒక్క ఉద్యోగులకే రూ.32 వేల కోట్లు బకాయి లు పెట్టి వెళ్లిపోయిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం. జగన్ అసమర్థతను చూసిన ప్రభుత్వ ఉద్యోగులు.. బకాయిల విషయంలో కూటమి ప్రభుత్వానికి మద్దతు తెలుపుతూ విడతల వారీగా ఇవ్వా లని సహకరిస్తున్నారు. రూ.32 వేల కోట్ల బకాయిల్లో ఇప్పటికే 12 వేల కోట్లు తమ ప్రభుత్వం చెల్లించింది. వైసీపీ నాయకులు బొత్స సత్యనారాయణ, కన్నబాబు జగన్ మాయలో పడి దిగజారి మాట్లా డుతున్నారు. వైసీపీ హయాంలో అప్పుల ప్రభుత్వం నడిచింది.. కూటమి హయాంలో అభివృద్ధి ప్రభుత్వం నడుస్తుందని స్పష్టం చేశారు.

# రైతు బిడ్డను..వారికి నష్టం జరగనివ్వను

- నిబంధనల ప్రకారం ధాన్యానికి డబ్బు చెల్లింపు
- సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి

మచిలీపట్నం (చైతన్యరథం): రైతులకు అన్యాయం జరగకుండా ప్రతి ధాన్యపు గింజ ప్రభుత్వమే కొనుగోలు చేసి ఎక్కడా లేని విధం గా 24 గంటల్లో నగదు చెల్లిస్తుందని సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. ఆదివారం గౌడ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి జన్మదిన వేడుకలలో భాగంగా తోట్ల వల్లూరు లో ప్రభుత్వ వైద్యులు ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని, రక్తదాన శిబిరాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ తాను రైతు బిడ్డ అని, రైతుల కష్టాలు తెలుసని, రైతులకు మేలు చేయాలని ఉద్దేశంతోనే తాను శనివారం కఠినంగా వ్యవహరించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం డబ్బులు రైతులకు చెల్లించే ఏర్పాటు చేశామ న్నారు. నీలిమీడియా



విషయాన్ని పక్కదారి పట్టించడంతో తాను పరుషంగా మాట్లాడవలసి వచ్చిందని తెలిపారు. గత ప్రభు త్వం లాగా రైతులకు డబ్బులు ఎగ్గొట్టే ఆలోచన తమ ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. అణా పైసలతో సహ నిబంధనల ప్రకారం ప్రతి రైతు పండించిన పంటకు ధర చెల్లించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా 24 గంటల్లోనే ధాన్యం డబ్బులు రైతులకు చెల్లిస్తున్న ప్రభుత్వం తమదేనన్నారు. దాదాపు 20 వేల కోట్లు ధాన్యం డబ్బులు చెల్లింపు కోసం ముందు గానే సిద్ధం చేసుకున్నామని తెలిపారు. కొన్ని ప్రతి బస్తాకు 24 గంటల్లో అవసరమైతే 4 నుంచి 5 గంటల్లో కూడా చెల్లింపు చేసిన దాఖలాలు ఉన్నాయన్నారు. తాను పేదరికం నుంచి వచ్చానని తనకు రైతుల బాధలు తెలుసన్నారు. రైతులకు ఎట్టి పరిస్థితు ల్లోనూ నష్టం జరగకూడదన్నది తమ అభిమతమని తెలిపారు. రైతులకు మిల్లర్లు, బ్రోకర్లు ఎవరు అన్యాయం చేసినా కఠిన చర్య లు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రభుత్వ అధికా రులు పనితీరు, ప్రవర్తన పట్ల ప్రజల అభిప్రాయాలను పైనుంచి ఎప్పటికప్పుడు సేకరిస్తున్నారు. తాను గట్టిగా మాట్లాడి రైతుకు రూ.1450 నుంచి రూ.1650 ఇప్పించడం తప్పు కాదన్నారు. ఈ చర్యల వల్ల మిల్లర్లు, అధికారులు ఎవరూ రైతుకు అన్యాయం చేయాలంటే వెనుకంజ వేస్తారని తెలిపారు.

# ఏపీని పారిశ్రామికంగా అగ్రస్థానంలో నిలుపుదాం

- వనరులను సద్వినియోగం చేసుకుందాం
- మూడు ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక
- దేశ అవసరాలు తీర్చేలా మైనింగ్‌ను అభివృద్ధి చేద్దాం
- రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములై తోడుగా నిలవాలి
- బిజినెస్ ఎక్స్ పో ప్రారంభంలో మంత్రి కొల్లు రవీంద్ర

విజయవాడ(చైతన్యరథం): దేశ పారిశ్రామిక అవసరాలు తీర్చ డంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలుపుదామని గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. విజయవాడ ఎస్ఎస్ కన్వెన్షన్‌లో ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన బిజినెస్ ఎక్స్‌పోను మంత్రి ప్రారంభించారు. ఏర్పాటు చేసిన స్టాళ్లలో నూతన ఆవిష్కరణలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరికొత్త ఆవిష్కరణలతో రాష్ట్రంలో నూతన పారిశ్రామిక శకం మొదలవుతోందని పేర్కొన్నా రు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంలో ఎక్కువ పెట్టుబడులు రావడం అభినందనీయం. మన రాష్ట్రానికి సుమారు వెయ్యి కిలోమీటర్ల సముద్ర తీరం ఉంది. పోర్టులు, రైలు రోడ్డు మార్గాలు పుష్కలంగా ఉన్నాయి. ఒకప్పుడు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణంతో హైదరాబాదు రూపురేఖలే మారిపోయాయి. అదే స్ఫూర్తితో నేడు అమరావతి నిర్మాణం చేపడుతున్నాం. గత ఐదేళ్లు ఎదుర్కొన్న ఇబ్బందుల కారణంగా అమరావతి నిర్మాణం ఆలస్యమైనప్పటికీ.. ఇప్పుడు పనుల్లో



వేగం పెంచాం. మరోవైపు శ్రీకాకుళం నుంచి తూర్పు గోదావరి వరకు విశాఖ ఎకనామిక్స్ రీజియన్, వెస్ట్ గోదావరి నుంచి ప్రకాశం జిల్లా వరకు అమరావతి రీజియన్, నెల్లూరు సహా రాయలసీమ జిల్లాలతో కలిపి రాయలసీమ ఎకనామిక్ రీజియన్ డెవలప్ చేస్తున్నాం. అదే సమయంలో ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేసేందుకు పెద్ద పేట వేస్తున్నాం. ప్రభుత్వ కృషికి ప్రైవేట్ సంస్థల తోడ్పాటు అత్యంత కీలకం. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే ప్రయత్నంలో వారి అభిప్రాయాలు తెలుసుకునేందుకు ప్రభుత్వ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది. ఇప్పటికే 20 పాలసీలను ప్రకటిం చాం. ఫలితంగా విశాఖ సమ్మిట్‌లో ఏకంగా 13 లక్షల కోట్ల పెట్టు బడులు ఆకర్షించాం. ఇదంతా చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్. మరో వైపు అనుమతులు విషయంలో పాటిస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నిర్ణయం క్యాలెండర్ మారే లోపు ఒప్పందాలను కార్య రూపం దాల్చేలా చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదే. ఫుడ్ పార్కులు, లాజిస్టిక్ పార్క్, ఎంఎస్ఎంఈ, టెంపుల్ టూరిజం, బ్యాక్ వాటర్స్ టూరిజం అభివృద్ధికి ఉన్న అవకాశాలను యువ పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకోవాలి. ఒక్కో ప్రాంతాన్ని ఒక్కో రంగానికి కీలకంగా మార్చేలా ప్రభుత్వం సనాహాలు చేస్తుం ది. అనంతపురంలో కియా రాకతో భూముల విలువలు అక్కడి ప్రజల తలరాతలు మారిపోయాయి. మడకశిరలో ఫుడ్ పార్క్ ఏర్పాటు చేయనున్నాం. మైనింగ్ రంగంలో కూడా అపారమైన పెట్టుబడి అవకాశాలున్నాయి. ఉత్తరాంధ్రలో క్రిటికల్ మినరల్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నాం. అదే సమయంలో బీచ్ శాండ్ మినరల్స్ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. దేశ పారిశ్రా మిక అవసరాలను తీర్చడంలో ఏపీ మైనింగ్ రంగాన్ని కీలకంగా మార్చబోతున్నాం. రాష్ట్రానికి ఆదాయం సమకూర్చడంతో పాటు 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యాన్ని కూడా సహకారం చేయ బోతున్నాం. ఈ యుద్ధంలో పారిశ్రామికవేత్తలు కూడా తమ వంతు పాత్ర పోషించి రాష్ట్ర అభివృద్ధికి తోడుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్తలు, యువత పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు ప్రతీకగా బ్రాహ్మణి



**- అవార్డు అందుకోవడం అభినందనీయం**

**- రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



అమరావతి (చైతన్యరథం): హెరిటేజ్ ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా బ్రాహ్మణి 'మోస్ట్ పవర్‌ఫుల్ ఉమెన్ ఇన్ బిజినెస్' అవార్డు అందుకోవడం అభినందనీయమని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఒక ప్రకటనలో ప్రశంసించారు. వ్యాపార రంగంలో విలువలు, దూరదృష్టితో సంస్థలను ముందుకు నడిపిస్తున్న బ్రాహ్మణి నాయకత్వం ప్రశంసనీయం. మహిళా సాధికారతకు ప్రతీకగా నిలుస్తున్నారు. ఇటీవల నారా భువనే శ్వరి ప్రతిష్ఠాత్మక డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్– 2025 అవార్డును అందుకోవడం గర్వకారణం. సామాజిక సేవలు, మహిళా అభి వృద్ధిలో ఆమె కృషి అభినందనీయం. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావడానికి ఇలాంటి అవార్డులు ప్రేరణగా నిలుస్తాయి. వారు దేశవ్యాప్తంగా మహిళలకు ఆదర్శంగా నిలుస్తున్నా రని కొనియాడారు.

# స్మార్ట్ టెక్నాలజీతో సేవల్లో వేగం, పారదర్శకత

**● మంత్రి నిమ్మల రామానాయుడు**

**● అంగన్వాడీ కార్యకర్తలకు 5 జీ సెల్‌ఫోన్లు పంపిణీ**

పాలకొల్లు (చైతన్యరథం): అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని జలవనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గంలో అంగన్వాడీ కార్యకర్తలకు ఉచితంగా 5 జీ సెల్ ఫోన్లను మంత్రి పంపిణీ చేశారు. పాలకొల్లులోని ఆయన కార్యాలయం వద్ద ఆదివారం జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గం మొత్తం మీద 224 మందికి కూటమి నాయకులతో కలిసి సెల్ ఫోన్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ సేవల్లో వేగం, పారదర్శకత కోసం అంగన్వాడీ వ్యవస్థలో స్మార్ట్ టెక్నాలజీని కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 58,204 అంగన్వాడీ కార్యకర్తలకు సెల్ ఫోన్ల పంపిణీకి రూ.75 కోట్లు ప్రభుత్వం వెచ్చించిందన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలోనే అంగన్వాడీ సిబ్బంది వేతనాలు పెరిగాయన్నారు. గతంతో



పోలిస్తే అంగన్వాడీ కార్యకర్తలకు గౌరవం, ఆర్థిక భద్రత పెరిగిందన్నారు. రాష్ట్రంలో 5 వేల మినీ అంగన్వాడీ కేంద్రాలను ప్రధాన అంగన్వాడీ కేంద్రాల స్థాయికి అప్‌గ్రేడ్ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు, భవనాలు, తాగునీరు, మరుగుదొడ్లు మెరుగుపర్చడంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు

అంగన్వాడీ కార్యకర్తలపై పని భారం తగ్గించేందుకు యాప్‌ల సంఖ్యను తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరిందన్నారు. పిల్లల పోషణ, తల్లుల ఆరోగ్య పర్యవేక్షణ మరింత సమర్థవంతంగా జరిగేందుకు డిజిటల్ వ్యవస్థ వినియోగం కీలకమన్నారు. అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి రామానాయుడు తెలిపారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ ప్రజా వేదిక కూల్చివేత ద్వారా విధ్వంస పాలన ప్రారంభించి ఐదేళ్లలో రాష్ట్ర ఖజానాను లూటీ చేసి ఖాళీ చేసి వెళ్ళిపోయాడని విమర్శించారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సమర్థత గల సీఎం చంద్రబాబు, ఆయనకు అండగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, వీరికి తోడుగా ప్రధాని మోదీల సహకారంతో రాష్ట్రాన్ని తిరిగి గాడిన పెడుతున్నారన్నారు. రాష్ట్రంలో పది,పదిహేను ఏళ్లు పాటు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటే అభివృద్ధి, సంక్షేమం కొనసాగుతాయన్నారు. అంగన్వాడీ కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బంది వచ్చినా అండగా ఉంటానని, జీతాల పెంపు విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తానని మంత్రి రామానాయుడు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

**- మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టీకరణ**

**- ప్రజాదర్బార్‌లో అర్జీల స్వీకరణ**



మచిలీపట్నం (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. కృష్ణా జిల్లా కేంద్రం మచిలీపట్నంలోని నియోజకవర్గ టీడీపి కార్యాలయంలో ఆదివారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి మంత్రి అర్జీలను స్వీకరించారు. అర్జీదారుల సమస్యలను ఓపిగ్గా ఆలకించిన ఆయన వారి సమస్యల పరిష్కారానికి భరోసా కల్పించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రతి వారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. రెవెన్యూ, పింఛన్లు, ఇళ్ల స్థలాలకు సంబంధించి ఎక్కువగా అర్జీలు వచ్చినట్లు మంత్రి తెలుపుతూ, వచ్చిన అర్జీలను వెంటనే ఆన్‌లైన్ చేసి వాటిని సంబంధిత అధికారులకు పంపించి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తున్నామన్నారు.

గత ప్రభుత్వంలో పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాల కాలనీల్లో సరైన మౌలిక వసతులు లేక లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకునేందుకు ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయని, అలాంటి వాటిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. గ్రామాలలో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు చొప్పున పేదలకు ఇళ్ల స్థలాలు అందిస్తున్నామని, అందుకు సంబంధించిన కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

**అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళిక**

రాష్ట్రంలో ఉమ్మడి శ్రీకాకుళం నుంచి తూర్పుగోదావరి జిల్లా వరకు, పశ్చిమగోదావరి నుంచి ప్రకాశం వరకు, అదేవిధంగా నెల్లూరు జిల్లా నుంచి రాయలసీమ జిల్లా లతో మూడు ఎకనామిక్ జోన్లు ఏర్పాటు చేసి అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్యచరణ సిద్ధం చేసిందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టే విధంగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అనేక సంస్థలతో ఒప్పందాలు చేసుకుందని గుర్తు చేశారు. ఈ క్రమంలో మచిలీపట్నంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు మైరా, పోస్ట్‌కార్డు అనే సంస్థలు పెట్టుబడులు పెట్టి అభివృద్ధి చేసేందుకు ముందుకొస్తున్నాయని, అదేవిధంగా నౌకల తయారీ పరిశ్రమ ఏర్పాటుకు సంబంధించి గోవా, ఢిల్లీ, ఇతర దేశాల నుంచి నాలుగు సంస్థలు రానున్నాయని వివరిస్తూ, త్వరలో వారికి అవసరమైన భూములను కేటాయించి పనులను ప్రారంభిస్తామని తెలిపారు. దీని ద్వారా ఈ ప్రాంతంలో యువతకు పెద్ద ఎత్తున ఉపాధి లభించను న్నదన్నారు. ఏకకాలంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ 2047 నాటికి రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామని మంత్రి ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని), రాష్ట్ర ఆక్వా కల్చర్ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ లంకె నారాయణ ప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ, కూటమి నాయకులు బచ్చుల అనీల్, మధుసూదనరావు, సోమశేఖర్, ఇలియాస్ బాషా, సుబ్రహ్మణ్యం, తదితర నాయకులు పాల్గొన్నారు.

# నరరూప రాక్షసులకు జగన్‌రెడ్డి అండ

**● పిన్నెల్లి అరాచకాలు రాష్ట్ర ప్రజలు చూశారు**

**● అక్రమ కేసులంటూ డైవర్షన్ రాజకీయాలు సిగ్గుచేటు**

**● ప్రజలు సంబరాలు చేసుకుంటుంటే తట్టుకోలేకపోతున్నారు**

**● మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి ధ్వజం**



అమరావతి(చైతన్యరథం): పిన్నెల్లి వంటి నరరూప రాక్షసులను జగన్‌రెడ్డి ప్రోత్సహిస్తున్నారని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మ నందరెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. నరహంతకుడు జైలుకు పోయాడు.. మాచర్ల ప్రజలు దీపావళి సంబరాలు చేసుకున్నారు. ప్రజలు ఆనందపడుతుంటే వైసీపీ రాజకీయ కక్షతో డ్రామాలు ఆడుతోందని ధ్వజమెత్తారు. అధికార మదంతో చేసిన నేరాలు, ఘోరాలు శాపాలుగా వెంటాడుతుంటే..అక్రమ కేసులంటూ సానుభూతి కోసం డైవర్షన్ రాజకీయాలు చేయటం వైసీపీకే చెల్లు తుందన్నారు. పిన్నెల్లి సోదరులు చేసిన దాడులు, దౌర్జన్యాలు, హత్యలను ప్రజలు కళ్లారా చూశారు. తురకా కిషోర్ వంటి రాక్షసులను తయారు చేసి ప్రజల మీద వదిలేసి.. వారి ఆర్తనాదా ల మధ్య జగన్‌రెడ్డితో కలిసి సైకో ఆనందం పొందిన నీచులు పిన్నెల్లి సోదరులు. 'జై జగన్' అనలేదని తోట చంద్రయ్యను పీక కోసేశారు..జల్లయ్యని పొట్టన పెట్టుకున్నారు. బడుగు–బలహీన వర్గాలను హింసించి హతమార్చి ఎన్నో కుటుంబాలను రోడ్డున పడేశారు..వాళ్లు మనుషులు కాదా? నరహంతకులను వెనకేసు కొస్తున్న జగన్‌రెడ్డికి కనీసం మానవత్వం లేదా? అని ప్రశ్నించారు. ఒక హంతకుడి పాపం పండి కోర్టు ఆదేశాలతో అరెస్టు అయితే అక్రమ నిర్బంధం అంటున్న వైసీపీకి కోర్టు అంటే లెక్క లేదు.. ప్రజాస్వామ్యంపై గౌరవం లేదు.. జగన్మోహన్‌రెడ్డి లాంటి సైకో నాయకులు రాష్ట్రంలో ఉండటం రాష్ట్రానికే ప్రమాదం. నాటి పాలనలో మాచర్ల నియోజకవర్గాన్ని రావణకాష్ఠంలా మార్చి తాలి బన్లలా ప్రతిపక్షాలు, ప్రజలపై దారుణ దమనకాండకు తెగబడిన దౌర్జన్యకారులకు సంఘీభావమా? జగన్‌రెడ్డి అండతో వ్యవస్థల న్నింటినీ గుప్పెట్లో పెట్టుకుని పేట్రేగిపోయారు. మాచర్లలో గత ఐదేళ్లు పిన్నెల్లి రాజ్యాంగం, చట్టమే అమలైంది. అక్రమ వ్యాపారా లు, భూదందాలు, గనుల అక్రమ తవ్వకాలతో పెద్దఎత్తున దోపిడీకి పాల్పడ్డారు. పోలింగ్ కేంద్రాల్లో చొరబడి ఈవీఎంలను ధ్వంసం చేశారు, సీఐపై హత్యాయత్నం చేసి బరితెగించారు. బడుగు–బలహీన వర్గాల గొంతు నొక్కి, రక్తం తాగిన ఈ ఇద్దరు నరరూప రాక్షసులు చట్టం ముందు అడ్డంగా దొరికిపోయారు. చేసిన పాపాలు ఊరికేపోతాయా? మాచర్లలో మరోసారి దీపావళి వేడుకలు జరుగుతున్నాయి. ప్రజలు సంతోషంగా ఉంటే జగన్‌రెడ్డి తట్టుకుపోలేకపోతున్నాడని మండిపడ్డారు.





# సాంప్రదాయ సాగుకు సహకరిస్తాం

## సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు హామీ

ఉంగుటూరు, (చైతన్యరథం): నియోజకవర్గంలోని నిడమర్రు మండలం తోకలపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనడానికి విచ్చేసిన గృహనిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథికి స్థానిక శాసనసభ్యుడు పత్సమట్ల ధర్మరాజు, అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులుకు ఘన స్వాగతం పలికారు. అనంతరం తోకలపల్లి గ్రామస్తులు కొల్లేరు ఆధారిత గ్రామాల సమస్యలు తెలియజేశారు. గన్ని మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యుడు, తాను కలిసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ సమస్య పరిష్కారానికి మంత్రి కూడా కృషీ చేస్తారని మీ సమస్యలపై మాకు అవగాహన ఉందని అటు అధికారులతోను ఇటు రాజకీయంగాను సమస్య పరిష్కారానికి కృషీ చేస్తున్నమని, సాంప్రదాయ సాగుకు అడ్డంకులు లేకుండా చేస్తామని అన్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ సొసైటీ భూముల్లో సాంప్రదాయ సాగును అనుమతించాలని, ఫారెస్టు అధికారులు మమల్ని చాలా ఇబ్బంది పెడుతున్నారని, రాబోయే రోజుల్లో గ్రామాన్ని కాళి చేసి వలసలు పోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. మా పిల్లలకు మాకు జీవనోపాధి లేకుండా పోయిందని, ఎపుడు ఇటువంటి పరిస్థితి లేదు, బతుకు తెరువు లేనిపక్షంలో మాకు ఆత్మహత్యలే శరణ్యం అని గ్రామస్తులు ఆవేదన వ్యకం చేశారు. ఇక్కడ ఉపాధి లేక వారం రోజులు పాటు పనికోసం తెలంగాణా వంటి దూర ప్రాంతాలకు వలసలు వెళ్లి కొన్నిసార్లు ప్రమాదాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మాకు స్కూల్ కట్టుకోవాలన్న మా భూములు 22ఎ లో పెట్టారని. ఎటువంటి రిజిస్ట్రేషన్ లు జరగడం లేదని గ్రామస్తులు అన్నారు.

కొల్లేరులో అనేక కాలుష్య కారకాలు కలుస్తున్నాయని వాటిని ఆపకుండా మేము సాంప్రదాయ వ్యవసాయం చేస్తే పర్యావరణానికి హాని కలుగుతుందనడం హాస్యాస్పదమని వాపోయారు. మా సాంప్రదాయ సాగుకు చట్టబద్ధత కల్పించండి అని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ కాలానుగుణంగా చట్టాలు మారడం వలన ఇటువంటి పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. మేమందరం దీని మీద చర్చించాం. ఎన్నోసార్లు అటవీశాఖ అధికారులతో మాట్లాడామన్నారు. త్వరలో వీటి మీద సరైన నిర్ణయం వెలువడుతుందని అన్నారు. ఒక స్వార్థపూరిత వ్యక్తి కొన్ని చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేయడం వల్ల ఇటువంటి పరిస్థితులు వస్తున్నాయి. మీ వేదనలో అర్థం ఉంది కానీ సుప్రీం కోర్టు పరిధిలో ఉండటం వల్ల మనం మాట్లాడలేకపోతున్నామన్నారు. ఫారెస్టు అధికారులతో మాట్లాడతామని చెప్పి అక్కడే ఉన్న అటవీ రేంజర్ అధికారులతో చర్చించారు. సాంప్రదాయ వ్యవసాయం చేసుకొనివ్వాలని సూచించారు. ఎటువంటి ఆటంకాలు సృష్టించవద్దన్నారు. పెట్టుబడిదారులను అడ్డుకుందామని పిలుపునిచ్చారు. కొల్లేరు ఆధారిత ప్రాంత ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తామన్నారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తామని, అధికారులతో సమావేశమై త్వరలో సమస్యకు పరిష్కారం సూచిస్తామని అన్నారు.

# ఆదిత్యుని సన్నిధిలో కేంద్రమంత్రి

## రామ్మోహన్ నాయుడు కుటుంబం ప్రత్యేక పూజలు

శ్రీకాకుళం, (చైతన్యరథం): కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్నాయుడు అరసవల్లి సూర్యనారాయణ స్వామిని దర్శించుకున్నారు. సతీమణి శ్రావ్య, కుమారుడు శివాన్



ఎర్రన్నాయుడితో కలిసి ఆదిత్యుని దర్శనం చేసుకున్నారు. తొలుత ఆలయ అధికారులు, అర్చకులు వారికి పూర్ణకుంభం, మంగళ వాయిద్యాల మధ్య స్వాగతం పలికారు. అనంతరం రామ్మోహన్ నాయుడు దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలోని వినాయక, శైవ క్షేత్రాలను ఈ సందర్భంగా వారు దర్శించుకున్నారు. ఆ తర్వాత అనివెట్టి మండపంలో రామ్మోహన్, శ్రావ్య, శివాన్ ఎర్రన్నాయుడులకు అర్చకులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం తీర్థప్రసాదాలు, స్వామివారి చిత్రపటాన్ని అర్చకులు, ఆలయ అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ ఆదిత్యుని దర్శించుకోవడం ఆనందంగా ఉందని ఎప్పుడు దర్శనానికి వచ్చినా ఎంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. దేశ ప్రజలందరిపై భాస్కరుడి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. త్వరలో జరగబోయే వైకుంఠ ద్వార దర్శనం, రథసప్తమి ఉత్సవ ఏర్పాట్లను ఈ సందర్భంగా అధికారులను అడిగి కేంద్రమంత్రి తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలని.. వేడుకలను వైభవంగా నిర్వహించాలని ఆదేశించారు.



విజయనగరం పట్టణంలోని క్షత్రియ పరిషత్ ఆధ్వర్యంలో గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతి రాజుకు జరిగిన ఆత్మీయ సత్కార సభలో పాలొన్న విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతిరాజు





ఉంగుటూరు నియోజకవర్గం నిడమర్రు మండలం పతేపురం గ్రామంలో నూతనంగా 3 కోట్ల 97 లక్షలతో నిర్మించనున్న 33/11 విద్యుత్ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేసిన గృహనిర్మాణ శాఖా మాత్యులు కొలుసు పార్థసారథి, స్థానిక శాసనసభ్యు పత్సమట్ల ధర్మరాజు, అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు



# ఆంధ్రులంతా గర్వపడే రాజధానిగా అమరావతి

## గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్



తాడికొండ, (చైతన్యరథం):తాడికొండ మండలం, మోతడక గ్రామంలో జరిగిన రూ. 2.3 కోట్ల విలువైన బీసీ ఎస్సీ, ఓసి కమ్యూనిటీ హాల్స్ ను తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్‌తో కలిసి గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఆదివారం ప్రారంభించారు. గ్రామ నాయకులు కంచర్ల శివరామయ్య, ఎడ్లపల్లి సాంబశివరావు లాంటి నాయకుల ద్వారా ఈ గ్రామం అభివృద్ధి చెందిం అనడంలో సందేహమే లేదన్నారు. టిడిపి హయాంలో గ్రామ గ్రామాన వేసిన సిమెంట్ రోడ్లు లేకపోయి ఉంటే ఈరోజు ఇలా ప్రశాంతంగా నడవగలిగే వాళ్ళమే కాదన్నారు. ప్రతి ఒక్క నాయకులు, పౌరులు అని తేడా లేకుండా ఐకమత్యంగా నడుస్తూ మోతడక గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడం ఆదర్శనీయమన్నారు. హైదరాబాదులో హైటెక్ సిటీ ప్రారంభించడానికి ముందు ఒక ఎకరం రూ. 2 లక్షలు ఉండగా, ఇప్పుడు హైటెక్ సిటీకి 50 కిలోల మీటర్ల దూరంలో ఉన్న ప్రాంతంలోను ఒక్కో ఎకరం రూ. 2, 3కోట్ల విలువ పలుకుతుందన్నారు.

త్వరలో మన అమరావతి ప్రాంతంలో కూడా అలాంటి పరిస్థితి రాబోతుందని ప్రజలు గుర్తించాలన్నారు. అమరావతి అభివృద్ధికి సీఆర్డీఏ నమోనా అన్నారు. పూలింగ్ కు ఇచ్చిన 29 గ్రామాల్లో కూడా రోడ్లు, కమ్యూనిటీ హాల్స్, స్మశాన వాటికలు, యూజీడి వంటి మౌలిక సదుపాయాల నింటిని సదుపాయాలన్ని పట్టణాలతో సమానంగా అభివృద్ధి చెందబోతున్నాయన్నారు. త్వరలో మోతడకలో రూ. 5 కోట్ల విలువైన పికిల్ క్లస్టర్ ఏర్పాటు చేయబోతున్నామన్నారు. ఒకప్పుడు ఎకరం రూ. 20 లక్షలు కూడా పలకని భూములు ఈరోజు కోట్లల్లో విలువ పెరిగాయయన్నారు. రైతులు అమరావతికి ఇచ్చిన భూముల్లో ఈరోజు రూ. 50 వేల కోట్ల పెట్టుబడితో పనులు జరుగుతున్నాయన్నారు. 2014లో విశాఖలో అభివృద్ధి చేశారనే ఉద్దేశంతో, అక్కడి ప్రజలు 2019లో కూడా నాలుగు ఎమ్మెల్యే సీట్లను అందించారన్నారు. అలాంటి విశాఖపట్టణంలో ఈరోజు ఎన్నో ఇండస్ట్రీలు, ఏకంగా గూగుల్ డేటా సెంటర్ కూడా ఆవిర్భవించిందన్నారు. ఇవాళ పెరిగిన పోటీతత్వంతో పరిశ్రమలు కేవలం ఆహ్వానిస్తే సరిపోదు, వారికి కావలసిన సౌకర్యాలు, ల్యాండ్, సబ్సిడీ తదితరాలు కల్పించగలిగితేనే వస్తాయన్నారు. అమరావతిలో కొందరు రైతులు పడుతున్న ఇబ్బందులకు కిందిస్థాయి ఉద్యోగులు చేసిన కొన్ని పొరపాట్లు కూడా ఒక కారణం కావచ్చున్నారు. అమరావతిని చట్టబద్ధం చేసేందుకు త్వరలోనే పార్లమెంటులో గెజిట్ ప్రవేశ పెట్టించ పోతున్నాము. కొన్ని పత్రికల్లో రాసి అవాస్తవ వార్తా కథనాలను నమ్మవద్దని ప్రజలకు మనవి చేశారు. గుంటూరు వెంగళయపాలెం చెరువులో మేము చేసిన అభివృద్ధి కారణంగా నేడు దేశంలోనే అది ఒక మోడల్ చెరువుగా పేరు పొందుతుందన్నారు. ప్రజలు చూపిన అభిమానానికి ఏమాత్రం తగ్గకుండా మీ అందరికీ అభివృద్ధి చేసి చూపిస్తామని హామీ ఇస్తున్నామన్నారు. గ్రామానికి నిధులు ఏ మార్గంలో తీసుకురావాలి, ప్రజలకు ఎలాంటి సౌకర్యాలు కల్పించాలి అని ఆలోచించే నాయకత్వం ఈ గ్రామానికి ఉందని ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ అన్నారు. మోతడకలో నేడు ప్రారంభించిన కైలాస సత్రం, బిసి, ఎస్సి, ఓసి కమ్యూనిటీ హాల్లో తదితర నిర్మాణాలు ఇందుకు నిదర్శనమన్నారు. పనిచేయాలని ఉత్సాహం ప్రజలకు మంచి చేయాలని ఆదేశంతో ముందుకు వచ్చిన కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఖచ్చితంగా నియోజకవర్గానికి మేలు జరుగుతుందని నమ్ముతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ కార్యాలయ కార్యదర్శి కంచర్ల శివరామయ్య , రాష్ట్ర ఖాదీ బోర్డు డైరెక్టర్ యడ్లపల్లి సాంబశివరావు, తాడికొండ మండల పార్టీ అధ్యక్షులు తలసిల్ల ప్రసన్న, సర్పంచ్ ఎడ్లపల్లి పద్మావతి, తాడికొండ నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ విజయ శేఖర్, తాడికొండ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ కంతేటి బ్రహ్మయ్య, టీడీపీ సీనియర్ నాయకులు శేషయ్య పాల్గొన్నారు.

# ధన్యజీవులు పురోహితులు

## తెలుగుదేశం పొలిటికల్ సెక్రటరీ, పోలిట్‌బ్యూరో సభ్యుడు టీడీ జనార్దన్



కొవ్వూరు, చైతన్యరథం): గోష్పాద క్షేత్రం లో శ్రీ గాయత్రీ లక్ష్మి గణపతి పశ్చిమ గోదావరి జిల్లా పురోహిత సంఘం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య సుమారు 500 మంది పురోహిత పరీక్షలు నిర్వహించి ఉత్తీర్ణలైన పురోహితులకు పట్టా ప్రదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పొలిటికల్ సెక్రటరీ, పోలిట్‌బ్యూరో సభ్యుడు టీడీ జనార్దన్, శాసన సభ్యుడు ముప్పిడి వెంకటేశ్వర రావు ముఖ్య అతిదులుగా పాల్గొన్నారు. పలువురు వేద పండితుల సమక్షంలో పరీక్షలో ఉత్తీర్ణలైన పురోహితులకు సర్టిఫికెట్లను ఎమ్మెల్యే, టీడీ జనార్దన్ చేతులమీదుగా అందజేశారు. బ్రాహ్మణ సమాఖ్యకు తమ వంతు సహకారం అందిస్తామని వారికున్న డిమాండ్లను పరిష్కరించాడానికి తమ వంతు కృషి చేస్తామని నాయకులు హామీ ఇచ్చారు. భగవంతునికి భక్తునికి అనుసంధానమైన పురోహితులు ధన్య జీవులని కొనియాడారు. ఈ కార్యక్రమానికి ఈ కార్యక్రమం లో ద్వి సభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి కంఠమణి రామకృష్ణ, మద్దిపట్ల శివరామ కృష్ణ, సూరపని చిన్ని, సూర్యదేవర రంజిత్, బేతిన నారాయణ, వేమగిరి వెంకటరావు కాకర్ల నారాయుడు పాల్గొన్నారు.

# కనిగిరిలో సందడిగా చాయ్ 3

## పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు

కనిగిరి, (చైతన్యరథం): మున్సిపాలిటీ 9వ వార్డులో చాయ్ 3 కార్యక్రమం సందడిగా జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ప్రజలను ప్రత్యక్షంగా కలిశారు. స్థానికుల సమస్యలు, అవసరాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ఆరా తీశారు. నేరుగా మాట్లాడుతున్న ముందుగా సభ్యులు, నాయకులతో చాయ్ త్రాగుతూ సమావేశం నిర్వహించారు. ఆ ప్రాంతంలో జరుగుతున్న పనులపై సమీక్ష జరిపారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలోనే అంగన్‌వాడీ ఉద్యోగులకు ఆదరణ

## అంగన్వాడీ కార్యకర్తలకు 5జీ సెల్ ఫోన్లు పంపిణీ చేసిన మంత్రి డాక్టర్ రామానాయుడు



పాలకొల్లు, (చైతన్యరథం): నియోజకవర్గంలో అంగన్వాడీ కార్యకర్తలకు ఉచితంగా 5జీ సెల్ ఫోన్ల ను మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు పంపిణీ చేశారు. పాలకొల్లులో ఆయన కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గం మొత్తం మీద 224 మందికి కూటమి నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ సేవల వేగం, పారదర్శకత కోసం స్మార్ట్ టెక్నాలజీని అంగన్వాడీ వ్యవస్థలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 58,204 అంగన్వాడీ కార్యకర్తలకు సెల్ ఫోన్ల పంపిణీకి రూ.75 కోట్లు ప్రభుత్వం వెచ్చించిందన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలోనే అంగన్వాడీ సిబ్బంది వేతనాలు పెంపు జరిగిందని చెప్పారు. గతంతో పోలిస్తే అంగన్వాడీ కార్యకర్తల గౌరవం, ఆర్థిక భద్రత పెరిగిందన్నారు.రాష్ట్రంలో 5 వేల మినీ అంగన్వాడీ కేంద్రాలను ప్రధాన అంగన్వాడీ కేంద్రాల స్థాయికి అప్‌గ్రేడ్ చేసిన కూటమి ప్రభుత్వమన్నారు.అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు, భవనాలు, త్రాగునీరు, మరుగుదొడ్లు మెరుగుపర్చడంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. అంగన్వాడీ కార్యకర్తలపై పని భారం తగ్గించేందుకు యాప్‌ల సంఖ్యను తగ్గించాలనే ప్రతిపాదనతో కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరిందన్నారు.పిల్లల పోషణ, తల్లుల ఆరోగ్య పర్యవేక్షణ మరింత సమర్థవంతంగా జరిగేందుకు డిజిటల్ వ్యవస్థ వినియోగమని,అంగన్వాడీలు ప్రభుత్వానికి కీలక భుజాలని, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి రామానాయుడు తెలిపారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ ప్రజా వేదిక కూల్చివేత ద్వారా పాలన ప్రారంభించి ఐదేళ్లలో రాష్ట్ర ఖజానాను లూటీ చేసి ఖాళీ చేసి వెళ్ళిపోయాడు అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సమర్థత గల చంద్రబాబు, ఆయనకు అండగా పవన్ కళ్యాణ్, వీరికి తోడుగా మోదీల సహకారంతో చిన్న బిన్నమైన ఆర్థిక వ్యవస్థను చక్కబెడుతున్నారన్నారు. రాష్ట్రంలో పది పదిహేను ఏళ్లు పాటు ప్రభుత్వం అధికారంలో ఉంటే అభివృద్ధి సంక్షేమం కొనసాగుతాయి అన్నారు. అంగన్వాడీ కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బంది వచ్చిన మీకు అండగా ఉంటానని, జీతాల పెంపు విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తానని మంత్రి రామానాయుడు తెలిపారు.

# దార్శినిక ప్రయోజనాలు తెలియని విధ్వంస పాలకులు

## వైసీపీపై విరుచుకుపడిన పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొమ్మాలపాటి పీపీపీపై కేంద్రం నిర్ణయంపై హర్షం



పల్నాడు, (చైతన్యరథం): ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో దార్శనికతతో పీపీపీ విధానాన్ని రాష్ట్రం అమలు చేస్తుంటే.., ఆ విధానాలను ఆదర్శంగా తీసుకుని కేంద్రం కూడా అనుసరించడం ఎంతో అభినందనీయమని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ ఆదివారం మీడియాకు తెలిపారు. చంద్రబాబు ముందుచూపు చర్యలు దేశానికే సమర్థనీయమని పార్లమెంట్ స్థాయి సంఘం సిఫార్సులతో మరోసారి రుజువైందని పేర్కొన్నారు. పీపీపీ విధానంతో రాష్ట్ర వైద్యరంగంలో పెనుమార్పులు చోటు చేసుకుని.., ప్రజలకు మరింత సౌకర్యవంతంగా వైద్య సేవలు అందుతాయన్న దురుద్దేశంతోనే జగన్ అండ్ కో మెడికల్ కళాశాల విషయంలో దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో రాష్ట్ర వైద్యరంగంలో వచ్చే సత్ఫలితాలు ప్రజలకు చేరువకాకూడదనే సైకో బ్యాచ్ కుట్రలు పన్నుతోందని ఆయన వెల్లడించారు. ఫేక్ సంతకాలు, కుత్రిమ ఉద్యమాలు, నకిలీ ధర్నాలతో ప్రజలు జగన్ రెడ్డి పార్టీని ఎప్పుడో ఛీ కొట్టారని, ఎంత విషప్రచారం చేసినా ఎవరూ నమ్మరని ఆయన చెప్పుకొచ్చారు. కోట్ల రూపాయలు ఖర్చు చేసి వైద్యవిద్య అభ్యసించడంకోసం మన విద్యార్థులు విదేశాలకు వెళ్లి ఇబ్బందులు పడే పరిస్థితి లేకుండా రాష్ట్రంలోనే ఉన్నతమైన ప్రమాణాలతో నాణ్యమైన వైద్య విద్యను అందుబాటులోకి తీసుకొచ్చే ప్రయత్నం చంద్రబాబు చేస్తున్నారని వివరించారు. మెడికల్ సీట్లు పేద, మధ్యతరగతి విద్యార్థులకు అందుబాటులో ఉంటాయనే కనీస ఆలోచన కూడా లేకుండా వైసీపీ చేస్తున్న కుట్రలకు కేంద్రం చెంప చెళ్ళు మనిపించేలా నిర్ణయం తీసుకోవడం హర్షణీయమన్నారు.



# పేదల పెన్నిధి సీఎం సహాయనిధి

## లబ్ధిదారుడికి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

వేమూరు, (చైతన్యరథం): ముఖ్యమంత్రి సహాయ నిధినుండి అమృతలూరు మండలం అమృతలూరు గ్రామానికి చెందిన కొత్తపల్లి రవితేజ అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేసుకున్నారు. చికిత్స కోసం అయిన బిల్ని వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్ఎఫ్ కార్యాలయానికి పంపించారు. తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కు రూపంలో అమృతలూరు గ్రామానికి చెందిన కొత్తపల్లి రవితేజకు రూ.650683/- మంజూరు చేసి ఉన్నారు. మంజూరు అయిన మొత్తాన్ని వారికి చెక్కు రూపంలో శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు అందచేశారు.

# క్రీస్తు చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలి

## ఏపీఐడిసి చైర్మన్ దేగల ప్రభాకర్ పిలుపు




గుంటూరు, (చైతన్యరథం): సర్వ మానవ సమానత్వం శాంతి, సహనం, ప్రేమ, కరుణ సందేశం అందించి ఆచరించిన క్రీస్తు చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్ పేర్కొన్నారు. శారదా కాలనీ 31వ లైన్ లోని షెకీనా మినిస్ట్రీస్ చర్చిలో దేగల యూత్ ఆధ్వర్యంలో ఆదివారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా షెకీనా మినిస్ట్రీస్ చర్చి సంఘ చర్చి పాస్టర్ జీ. విజయ్ కుమార్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా ఏపీఐడిసి చైర్మన్ దేగల ప్రభాకర్ చేతుల మీదుగా చర్చిలో 100 మంది క్రైస్తవ మహిళలకు ఆదివారం చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏపీఐడిసి చైర్మన్ దేగల ప్రభాకర్ ఏసుక్రీస్తు పుట్టిన పవిత్ర రోజు క్రిస్మస్ పండుగను ఆనందంగా జరుపు కోవాలని తమ సందేశంలో పేర్కొన్నారు. అందరిపట్ల కృతజ్ఞత, ప్రేమ ,కరుణ కలిగి ఉండాలన్నారు. క్రీస్తు బోధనలను ఆదర్శంగా తీసు కోవాలని క్రిస్మస్ శు భాకాంక్షలు తెలిపారు. అందరూ దేవుడి ప్రేమతో మెలగాలన్నారు. క్రీస్తు లోక రక్షణకోసం రక్తం చిందించారన్నారు. క్రీస్తు బోధనల్లో ఆపదలో ఉన్న వ్యక్తులను కాపాడడం, సహాయం చేయడం ప్రతి ఒక్కరు మంచి మార్గంలో జీవితం గడిపే విధంగా క్రీస్తు బోధనలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్ డాక్టర్ అన్వేష్ కుమార్, దేగల యూత్ జిమ్ సునీల్, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# డొంక రోడ్డు పనులకు కృషి చేస్తా: ఎమ్మెల్యే బోడే

పెనమలూరు, (చైతన్యరథం): చిన్న ఓగిరాల నుండి పెద్ద ఓగిరాల వరకు రైతులు ఎరువులు పంట ఉత్పత్తుల రవాణా కోసం ఉపయోగించే డొంక రోడ్డును స్థానిక ఎమ్మెల్యే బోడే ప్రసాద్ సమక్షంలో పంచాయితీరాజ్ కమీషనర్ కృష్ణతేజ పరిశీలించారు. 2 కి.మీ పొడవు ఉన్న డొంక రోడ్డులో మొదటి కి.మీ వరకు మండలపరిషత్, పంచాయితీ నిధులతో పని చేస్తున్న రోడ్డు పనులను పరిశీలించారు. మిగిలిన రెండో కి.మీ అస్తవ్యస్తంగా రైతుల రవాణాకు ఇబ్బందిగా ఉన్న పరిస్థితిని రైతులు, ఎమ్మెల్యే బోడే ప్రసాద్ సహకారంతో కృష్ణతేజ దృష్టికి తీసుకువెళ్లగా, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గార్ల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.



# ఇక ప్రతి రోజూ పార్టీలో కార్యకర్తల పండుగ జరగాలి

## సీఎం చంద్రబాబు విజనే పార్టీకి మార్గదర్శకం గుంటూరుఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు, (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి 20వ డివిజన్ కమిటీ సభ్యులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.... తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడమే ప్రతి ఒక్కరి ప్రధాన బాధ్యతగా ఉండాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు. గతంలో కమిటీలకు పరిమిత పాత్ర మాత్రమే ఉండేదని, ఇకపై మాత్రం ప్రతి కార్యకర్త, ప్రతి ఇంచార్జ్కి నిరంతర బాధ్యత ఉంటుందని పేర్కొన్నారు. కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే కాదు, ప్రతి రోజు ప్రజల మధ్య ఉండే రాజకీయమే తమ లక్ష్యమని తెలిపారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ప్రతి డివిజన్లో ప్రతిరోజూ "పండగ వాతావరణం" కనిపించేలా పని చేయాలన్నారు. 20వ డివిజన్లో గతంలో టీడీపీ జెండా ఎగరకపోయినా, రానున్న రోజుల్లో తప్పకుండా ఎగరాల్సిందేనని ధీమా వ్యక్తం చేశారు. వ్యక్తులు కాదు, పార్టీ ముఖ్యం అన్నదే తమ సిద్ధాంతమని చెప్పారు. కార్యకర్తల సమస్యలు, సూచనలు తెలుసుకునేందుకు ప్రతి బుధవారం




"కార్యకర్తల రోజు"గా ప్రత్యేకంగా ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రకటించారు. ప్రతి డివిజన్లో ప్రతి నెల తప్పనిసరిగా సమావేశం నిర్వహించాలని, అందులో ఐదు అంశాల అజెండాతో తీర్మానాలు చేసి తనకు సమర్పించాలని సూచించారు. ఈ ఐదు అంశాల్లో రెండు పూర్తిగా కార్యకర్తలకు సంబంధించినవై ఉండాలని, మిగతా మూడు డివిజన్ అభివృద్ధికి సంబంధించినవై ఉండాలని తెలిపారు. సమస్యల పరిష్కారానికి నెల రోజుల గడువు ఇచ్చి, తదుపరి సమావేశంలో పురోగతిని సమీక్షిస్తామని పేర్కొన్నారు. సీనియర్ల అనుభవం, యువత ఉత్సాహం రెండింటి సమన్వయమే చంద్రబాబు నాయుడు గారి ఫార్ములా అని, అదే విధానాన్ని గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. క్లస్టర్ ఇంచార్జ్లు సమన్వయ బాధ్యత తీసుకుని, అంతర్గత సమస్యలను దశలవారీగా పరిష్కరించాలని సూచించారు. ప్రతి కార్యకర్త తాను తెలుగుదేశం పార్టీ కార్యకర్తననే గర్వంగా భావించాలని, ప్రజాసేవే పరమావధిగా పని చేయాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొల్లి అనిల్, షేక్ ఇమ్రాన్, తన్నీరు కృష్ణ, రఫీ, రబ్బానీ, ఆదంసా, చెన్నం సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



# సాగునీటి సంఘాలకు పూర్వవైభవం తెస్తాం

## మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడి

ఆత్మకూరు, (చైతన్యరథం): ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి హాజరయ్యారు. రైతు సంఘాల నేతలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, అన్నదాతలు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సమక్షంలో ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, సభ్యులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కమిటీ చైర్మన్ లు, సభ్యులు, నీటి సంఘాల చైర్మన్ లు, సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. రైతు ప్రస్థానంలో ప్రధాన భాగస్వామ్య వ్యవస్థలైన వ్యవసాయ మార్కెట్ కమిటీలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, సాగునీటి సంఘాలను పునరుద్ధరించి పూర్వ వైభవం తీసుకొస్తున్నామని మంత్రి ఆనం వెల్లడించారు.

అన్ని సంఘాలకు చైర్మన్‌లు, సభ్యులుగా రైతులనే నియమిస్తున్నామన్నారు. రాష్ట్ర స్థాయిలో డైరెక్టర్ పదవులు పొందిన వారిని అభినందించారు. బాధ్యతగా పని చేసి మంచి పేరు తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ: రైతు ప్రస్థానంలో ప్రధాన భాగస్వామ్య వ్యవస్థలైన వ్యవసాయ మార్కెట్ కమిటీలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, సాగునీటి సంఘాలను పునరుద్ధరించి పూర్వ వైభవం తీసుకొస్తున్నామన్నారు. గతంలో నిర్వీర్యమైన ఈ వ్యవస్థలను ప్రజాస్వామ్య బద్ధంగా ప్రక్రియను పూర్తి చేసి రైతులనే సభ్యులుగా నియమించినట్లు చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ పథకం అమలు చేసి రైతుకు అండగా నిలిచామన్నారు. జిల్లాలో సోమశిల కండలేరు జలాశయాల్లో వరుణ దేవుడి దయవల్ల 150 టీఎంసీల వరకూ వరకు నీరు సమృద్ధిగా ఉందన్నారు. రైతులు విత్తనం నాటే దగ్గర నుంచి పంట అమ్ముకునే వరకు తమ ప్రభుత్వం చేదోడుగా నిలుస్తుందని, ఇది రైతు పక్షపాత ప్రభుత్వమని మంత్రి పేర్కొన్నారు. సోమశిల హై లెవెల్ పనులను కూడా మొదలుపెట్టి మర్రిపాడు మండలానికి నీళ్లు ఇవ్వాలన్నదే తమ లక్ష్యంగా మంత్రి చెప్పారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలను బలోపేతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీని అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ తయారు చేయమని అధికారులు ఆదేశించినట్లు మంత్రి చెప్పారు.

ఎరువులను, విత్తనాలను ఇబ్బంది లేకుండా సరఫరా చేస్తున్నట్లు వివరించారు. రైతులకు అన్ని విధాలా తోడుగా ఉంటూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ప్రధాన లక్ష్యంగా తమ ప్రభుత్వం దృఢ సంకల్పంతో పని చేస్తుందని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి గుర్రప్ప, మార్కెటింగ్ శాఖ ఏడి అనిత, వ్యవసాయ శాఖ ఏడి నర్సోజిరావు, ఆర్డీవో పావని, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.



# మెగా వైద్య శిబిరానికి భారీ స్పందన

తోట్లవల్లూరు, (చైతన్యరథం): పామర్రు నియోజకవర్గ తోట్లవల్లూరు మండలం తోటవల్లూరు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ వెల్ఫేర్ %డ% డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి 60వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ రాష్ట్ర పౌర సంబంధాల శాఖ మాత్యులు కొలుసు పార్థసారథి , స్థానిక శాసన సభ్యులు వర్ల కుమార్ రాజా వారి సంయుక్త ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, వైద్య సేవా విభాగాలను రిబ్బను కట్ చేసి ప్రారంభించారు. సభాధ్యక్షులుగా సీనియర్ పాత్రికేయులు,సంపాదకులు అయిన తటుకూరి రమణ వహించారు.ఈ వైద్య శిబిరంలో ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు ఆధ్వర్యంలో మెగా రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మాజీ యమ్ ఎల్ సి బాబు రాజేంద్ర ప్రసాద్, స్థానిక మండల పార్టీ నాయకులు వీ రపనేని శివరామ్ , పారిశ్రామిక వేత్త నూకల సాంబశివరావు ముఖ్యులు గా హాజరయ్యారు.ఈ రక్తదాన శిబిరంలో 153 మంది రక్త దానం చేశారు. 142 మందికి ఉంచితంగా కళ్లజోళ్లు పంపిణీకి గుర్తించారు. 50 మందికి కంటి ఆపరేషన్ అవసరత గుర్తించారు.వైద్య శిబిరంలో కామినేని ఆసుపత్రి, డా శ్రీకాంత్ దయాబెటీస్ వారు మరియు చర్మ వ్యాధుల చికిత్స, నరాల సమస్యలకు సంబంధిత ఆసుపత్రి బృందం 16 విభాగాల్లో వైద్య సేవలు అందించారు.1000మంది వివిధ రకాల ఆరోగ్య సమస్యల పై వైద్య సేవలు అందుకున్నారు. అధికార పార్టీ నేతలు అయిన కొనకళ్ళ బుల్లయ్య పలువురు కీలక నేతలు గురుమూర్తి ని శా ల్వాలతో సత్కరించారు. వైద్య శిబిరంలో తోట్లవల్లూరు జెడ్ పీ పాఠశాల యన్ సి సి విద్యార్థులు వాలంటరీ సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వర రావు, శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్, గౌడ కార్పొరేషన్ డైరక్టర్ భాస్కర్ గౌడ్, శొంఠి శివరామ్ ప్రసాద్, రజక కార్పొరేషన్ డైరక్టర్ వల్లూరు మధు సూధన రావు, అగ్రికుల కుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పీత గోపి చ%శీ% ద్, దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ బాలాజీ, ప్రతిభ సివిల్స్ అకాడమీ చైర్మన్ జంపన సుధాకర్, బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ అంగర రంగనాథ్, ఉయ్యూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ కొండ ప్రవీణ్ కుమార్, పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్ కుమారుడు వెంకట్ రామ్, జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు దండమూడి చౌదరి, మాజీ మంత్రి వడ్డీ శోభనాద్రిశ్వరరావు మనవడు సాయి శోభన్ వల్లూరు కిరణ్, పెద్దఎత్తున అభిమానులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో చెరగని ముద్ర స్వర్గీయ వంగవీటి రంగా

## దర్శి టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ నివాళులు



దర్శి, (చైతన్యరథం): పట్టణంలో ఆదివారం ఆంధ్రభోజుడు శ్రీకృష్ణదేవరాయలు, స్వర్గీయ వంగవీటి రంగా, స్వర్గీయ కనకం వెంకయ్య గార్ల విగ్రహ ఆవిష్కరణ మహోత్సవంలో దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. డాక్టర్ లక్ష్మీతో పాటు రంగా తనయుడు రంగా మిత్రమండలి నాయకుడు వంగవీటి రాధా, మాజీ శాసనసభ్యుడు నారపుశెట్టి పాపారావు, టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, కాపు నాయకులు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ పేదల కోసం, బడుగు బలహీన వర్గాల కోసం చివరి శ్వాస వరకు పనిచేసిన మహోన్నతమైన వ్యక్తి రంగా అని ఆమె కొనియాడారు. రంగా అంటే ఓ కులానికి నాయకుడు కాదని, పేదల పాలిట పెన్నిధి అని, ప్రజల అభ్యున్నతికి పాల్పడే ప్రజా నాయకుడని ఆమె అభివర్ణించారు. ప్రజల కోసం, ప్రజల ఆశయాల కోసం నిరంతరం పాటు పడుతూ... ఆటో డ్రైవర్ల అభ్యున్నతికి, పేద వర్గాల అభ్యున్నతికి, నిరంతరం పాటుపడే మహా నాయకుడు రంగా అన్నారు. రంగాని స్ఫూర్తిగా తీసుకొని, రాజకీయాలలో ప్రజాసేవ లక్ష్యంగా పనిచేయాలన్నారు. గడిచిన ఎన్నికల్లో తన నామినేషన్ రోజున వచ్చి తన విజయం కోసం పనిచేసిన అన్న రాధాకు మరొకసారి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ కృష్ణదేవరాయలు ఆనాడు ప్రజల కోసం ఎలా పనిచేశారో, మనకు తెలిసిన ఈ కాలంలో వెంకయ్య ఈ ప్రాంతానికి, ఈ ప్రాంత ప్రజలకు ఉన్న పనిచేశారని, ఈ ప్రాంత ప్రజలు వెంకయ్యతో ఉన్న అనుబంధం ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలన్నారు. అదే స్ఫూర్తితో గొట్టిపాటి వారసురాలుగా ప్రజల కోసం, ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం తాను డాక్టర్ లలిత్ సాగర్ కలిసి పనిచేస్తున్నామన్నారు. దర్శి దిశా దశ మార్చడమే మా లక్ష్యమని, కూటమి ప్రభుత్వంలో ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఐటీ విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి ఎలా అయితే నిరంతరం కష్టపడుతున్నారో, అదే స్ఫూర్తితో మనం కూడా పెద్దల ఆశయాలను ముందుకు తీసుకు వెళ్ళేందుకు, దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా మార్చుకునేందుకు చేయి చేయి కలుపుదాం అభివృద్ధి దర్శిని చూద్దాం అని



పిలుపునిచ్చారు. వారంలో ఐదు రోజులు దర్శి ప్రజలతో ఉంటూ, ప్రజల సమస్యల కోసం, ప్రజల అభ్యున్నతి కోసం, ఈ ప్రాంత అభివృద్ధి కోసం పడుతున్న కష్టానికి మీ అందరి సంపూర్ణ సహకారం అందిస్తున్నందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ఇదే స్ఫూర్తితో మనం ముందుకు వెళదాం అభివృద్ధి ప్రాంతంగా తీర్చిదిద్దుదాం అన్నారు. వంగవీటి రాధాకి దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, కడియాల లలిత్ సాగర్‌లు సాదరంగా స్వాగతం పలికారు. ఎల్వీ రోడ్‌లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని కొద్దిసేపు రాష్ట్ర రాజకీయాలు, కూటమి ప్రభుత్వంలో ప్రజల అభివృద్ధి, సంక్షేమం, ప్రజల సమస్యలపై చర్చించారు. దర్శి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై రాధా తో కొద్దిసేపు మాట్లాడారు. డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఎప్పుడూ ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల కోసం పనిచేస్తున్నారని మంచి పేరు తెచ్చుకున్నారని చెప్పారని ఈ సందర్భంగా రాధా వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమం లో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి – సుబ్బారావు, దర్శి పట్టణ టిడిపి అధ్యక్షులు చిన్నా మరియు కర్ణ శ్రీను, వాసు, కనకం శ్రీనివాసరావు, నూగుల కోటి, వేళ్ళ కోటి, ఊరిభిండి మధు, జనసేన నాయకులు పుప్పాల పాపారావు, చిరంజీవి, భ్రహ్మయ్య నియోజకవర్గం లోని కాపు సోదరులు, కూటమి శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

జోన్-5 (నంద్యాల, కర్నూలు, హిందూపురం, అనంతపురం, కడప) చైతన్యరథం

# టీడీపీ హయాంలోనే చెరువులకు జలకళ

## కుక్కపల్లి చెరువు వద్ద ఎమ్మెల్యే సునీత గంగపూజ, జలహారతి గత ఐదేళ్లలో వైసీపీ నీరు ఇవ్వాలన్న ఆలోచన చేయలేదన్న ఎమ్మెల్యే



రాప్తాడు, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంటేనే చెరువులకు నీరు వస్తుందని, రైతులు సంతోషంగా ఉంటారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ మండల పరిధిలోని కక్కలపల్లి చెరువుకు కృష్ణా జలాలు చేరి, మరువ పారుతున్న సందర్భంగా ఆమె గ్రామానికి వచ్చారు. ముందుగా పరిటాల సునీతకు గ్రామస్తులు, స్థానిక టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మహిళలతో కలిసి బోనాలు ఎత్తుకొని చెరువు వరకు ప్రదర్శన నిర్వహించారు. మహిళలతో కలిసి చెరువు వద్ద గంగమ్మకు బోనాలు సమర్పించి, గంగపూజ, జలహారతి నిర్వహించారు. మరువ పారుతున్న చెరువును చూసి గ్రామస్తులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పరిటాల సునీతకు, ముఖ్యమంత్రి చంద్రబాబుకు గ్రామస్తులంతా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో నియోజకవర్గంలో అన్ని చెరువులకు నీరు వచ్చేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఆరోజు నీరు-చెట్టు పథకం కింద తోపుదుర్తి నుంచి బుక్కచెర్ల వరకు కాలువ తవ్వామన్నారు. ఆరోజు బిల్లులు రాకపోయినా.. ఈరోజు నీరు రావడం సంతోషంగా ఉందన్నారు. వాస్తవంగా పీఏబీఆర్ నుంచి ఈ చెరువుకు నీరు వచ్చేదని.. అయితే ప్రతి ఏటా ఆలస్యం జరుగుతున్నందున హంద్రీనీవా ద్వారా నీరు అందించాలని తోపుదుర్తి నుంచి బుక్కచెర్ల వరకు కాలువ తవ్వినట్లు చెప్పారు. ఇప్పుడు బుక్కచెర్ల, కాట్నే కాలువ, కక్కలపల్లి చెరువులకు నీరు చేరిందన్నారు. ఈ నీరు రావడానికి గ్రామంలో కొందరు చాలా కష్టపడ్డారని అన్నారు. పీఏబీఆర్ ద్వారా మరికొన్ని చెరువులకు నీరు అందాల్సి ఉందన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో రాప్తాడు నియోజకవర్గంలో అన్ని చెరువులకు నీరు అందించామన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఏ రోజు కూడా నీరు అందించాలన్న ఆలోచన కూడా చేయలేదని విమర్శలు చేశారు. కేవలం వర్షాధారంగా వచ్చిన నీరు తప్ప వారు ప్రత్యేకంగా చొరవ తీసుకొని చెరువులకు నీరు అందించిన పాపాన పోలేదన్నారు. త్వరలో అప్పర్ పెన్నార్ ప్రాజెక్టును కూడా పూర్తి చేసి రామగిరి ప్రాంతానికి కూడా నీరు ఇస్తామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.



# ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రజాదర్బార్

## అర్జీలను స్వీకరించి, పరిష్కారం చూపిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

బనగానపల్లి, (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వినతులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులకు రాష్ట్ర రోడ్లు %డ% భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సూచించారు. నేటి ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు బనగానపల్లె మంత్రి క్యాంపు కార్యాలయంలో వివిధ వర్గాల ప్రజల నుంచి వచ్చిన పలు విజ్ఞప్తులను మంత్రి స్వయంగా స్వీకరించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం అభివృద్ధితో కూడిన సుపరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అన్నారు. బాధితుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. న్యాయబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో సంబంధిత అధికారులతో అక్కడిక్కడే ఫోన్ లో మాట్లాడి పరిష్కరించడం జరిగింది. ఎక్కువగా రెవెన్యూ సమస్యలు, ఫించన్లు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వంటి అంశాలు ఆయన దృష్టికి రాగా ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించడం జరిగింది. ఈ అర్జీలు స్వీకరణ కార్యక్రమంలో ఆయా సమస్యలపై మంత్రి స్పందించిన తీరుతో అన్ని వర్గాల నుంచి నుంచి ఆనందం వ్యక్తం అవుతుంది. మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చారు.






# ముఖ్యమంత్రి చంద్రబాబు వల్లే

# కరువు సీమకు కృష్ణాజలాలు

అమరాపురం, (చైతన్యరథం): మడకశిర నియోజకవర్గం కర్ణాటక సరిహద్దులో ఉన్న అమరాపురం చెరువుకు కృష్ణ జలాలు నింపాలని దృఢ సంకల్పంతో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆశీర్వాదంతో మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు గారు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి గారి కృషి పట్టుదలతో అమరాపురం చెరువుకు కృష్ణ జలాలు హంద్రీనీవా పథకం ద్వారా తీసుకురావడం జరుగుతుంది అందులో భాగంగా ఈరోజు చెరువులో కంప చెట్లను తొలగిస్తున్న పనులను పరిశీలించడం జరిగింది. గత ప్రభుత్వంలో మడకశిర నియోజకవర్గానికి కృష్ణ జలాలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి దక్కుతుందని మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చిట్టచివరి ఉన్న అమరాపురం చెరువుకు కృష్ణ జలాలు నింపే కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అమరాపురం మండల నాయకులు పాల్గొన్నారు.

# అమ్మగారిపల్లిలో వైకాపా ఖాళీ.. టీడీపీలోకి భారీగా చేరికలు

## అడ్వకేట్ ఈశ్వర్ రెడ్డిని సాదరంగా ఆహ్వానించిన బీటెక్ రవి

వేంపల్లి, (చైతన్యరథం): కడప జిల్లాలోని వైఎస్ జగన్ సొంత నియోజకవర్గమైన పులివెందులలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. వేంపల్లి మండలం అమ్మగారిపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది (అడ్వకేట్) వెన్నపూస ఈశ్వర్ రెడ్డి తన కుటుంబంతో పాటు, గ్రామానికి చెందిన పలుఇతర కుటుంబాలు వైకాపాను వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి వీరికి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, నాయకులు పేర్ల పార్థసారథి రెడ్డి, వేంపల్లె ఇంచార్జ్ రఘునాథ్ రెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





పెనుగొండ నియోజకవర్గం పరిగి హెడ్ క్వార్టర్ కు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త భజంత్రి గోపాల్ ఇటీవల గుండె పోటు తో మరణించగా, ఎనిమిది సంవత్సరాల క్రితం భార్య కూడా మరణించింది. అనాధలైన ఇద్దరి పిల్లలను పరామర్శించి అధైర్యపడకండి అన్ని విధాల అండగా ఉంటాం అని భరోసా కల్పించి ఆర్థిక సహాయం అందజేసిన హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికే పార్థసారథి కూటమి నాయకులు తదితరులు



## బీజేపీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నితిన్ నబిన్

న్యూఢిల్లీ: భారతీయ జనతా పార్టీ కీలక నియామకం చేపట్టింది. బీహార్ మంత్రి నితిన్ నబిన్‌ను బీజేపీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించింది. తక్షణం ఈ నియామకం అమల్లోకి వచ్చినట్టు తెలిపింది. ఈ మేరకు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ ఆదివారంనాడు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. నితిన్ నబిన్ నియామకాన్ని పార్టీ పార్లమెంటరీ బోర్డు ఆమోదించినట్టు ఆయన తెలిపారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడుగా జేపీ నడ్డా 2020 జనవరిలో బాధ్యతలు చేపట్టారు. ఆయన తన పదవీకాలం పూర్తిచేశారు. అయితే 2024 లోక్‌సభ ఎన్నికలతో సహా పలు కీలక ఎన్నికల సందర్భాలను పురస్కరించుకుని ఆయన పదవీకాలాన్ని పార్టీ పొడిగిస్తూ వచ్చింది. ఈ క్రమంలో సంస్థాగత పునర్వవస్థీకరణను పార్టీ చేపట్టింది.

**నితిన్ నబిన్ ఎవరు?**

నితిన్ నబిన్ బీహార్‌కు చెందిన బీజేపీ నేత. రాష్ట్ర రాజకీయాల్లో ఆయన కీలక నేతగా పేరు తెచ్చుకున్నారు. పాట్నాలో ఆయన జన్మించారు. బీజేపీ వెటరన్ నేత, మాజీ ఎమ్మెల్యే దివంగత నబిన్ కిషోర్ ప్రసాద్ సిన్హా కుమారుడే నితిన్ నబిన్. తన తండ్రి మరణానంతరం ఆయన క్రియాశీలక రాజకీయాల్లోకి వచ్చారు. ప్రస్తుతం ఆయన నితీష్ ప్రభుత్వంలో రోడ్ల నిర్మాణ శాఖ మంత్రిగా ఉన్నారు. నితిన్ నబిన్ ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. తొలిసారి పాట్నా వెస్ట్ నుంచి గెలిచారు. ఆ తర్వాత బంకీపూర్ నియోజకవర్గం నుంచి వరుసగా నాలుగుసార్లు 2010, 2015, 2020, 2025లో నెగ్గారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బంకీపూర్ నుంచి తమ సమీప ప్రత్యర్థిపై 51 వేల ఓట్ల ఆధిక్యంతో గెలిచారు.

## మెస్సి ఈవెంట్ నిర్వాహకుడికి బెయిల్ నిరాకరణ

కోల్‌కతా: అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి 'గోట్ ఇండియా టూర్' నిర్వాహకుడు శతద్రు దత్తాకు బెయిల్ ఇచ్చేందుకు కోర్టు నిరాకరించింది. దీంతో పోలీసులు ఆయనను 14 రోజుల కస్టడీకి తీసుకున్నారు. ఈనెల 13న తొలిరోజు పర్యటనలో భాగంగా సాల్ట్‌లేక్ స్టేడియానికి మెస్సి వచ్చారు. అయితే చెప్పిన సమయం కంటే అతి తక్కువ సమయం గడపటం, చూసేందుకు అవకాశం లేకపోవడంతో మెస్సి అభిమానులు రెచ్చి పోయారు. సీసాలు, ప్లాస్టిక్ కుర్చీలు స్టేడియంలోకి విసిరేయడంతో ఉద్రిక్తతలు తలెత్తాయి. పోలీసులు రంగంలోకి దిగడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. నిర్వాహణా లోపం కారణంగా గందరగోళానికి కారణమయ్యాడనే ఆరోపణపై శతద్రును హైదరాబాద్ వెళ్తుండగా ఎయిర్‌పోర్ట్ వద్ద పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం బిధాన్నగర్ కోర్టులో హాజరుపరచగా, ఆయనకు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరిస్తూ 14 రోజుల పోలీస్ కస్టడీకి కోర్టు ఆదేశించింది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కమిటీ ఆదివారంనాడు స్టేడియంను పరిశీలించింది. సీసీటీవీ ఫుటేజీను పరిశీలిస్తోంది. ఘటనకు దారితీసిన పరిస్థితులపై ప్రభుత్వానికి నివేదిక అందించనుంది.

## లిబియా దేశంలో భారతీయ కుటుంబం కిడ్నాప్

ఆఫ్రికా దేశం లిబియాలో భారతీయ కుటుంబం కిడ్నాప్‌నకు గురయ్యింది. బాధితులను విడిచిపెట్టేందుకు దుండగులు రూ. 2కోట్లు డిమాండ్ చేస్తున్నట్లు గుజరాత్ పోలీసులు తెలిపారు. బాధిత కుటుంబం రాష్ట్రంలోని మెహసాణా జిల్లాకు చెందినవారుగా వెల్లడించారు. మెహసాణా సూపరింటెండెంట్ అధికారి హిమాన్షు సోలంకి కథనం ప్రకారం.. కిస్మత్సింగ్ చావ్డా, అయన భార్య హీనాబెన్, కూతురు దేవాన్ని కిడ్నాప్‌నకు గురయ్యారు. పోర్చుగల్ లో స్థిరపడ్డ కిస్మత్ సోదరుడు వద్దకు వలస వెళ్లాలని తొలుత ఆ కుటుంబం భావించింది. ఇందుకోసం అక్కడి ఏజెంట్ సాయం కోసం యత్నించింది. ఓ ఏజెంట్ ద్వారా గతనెల 29న విమానంలో అహ్మదాబాద్ నుంచి దుబాయికి వెళ్లారు. అక్కడి నుంచి ఈ కుటుంబాన్ని లిబియాలోని బెంఘాజీ నగరానికి తీసుకెళ్లారు. అక్కడే వారిని కిడ్నాప్ చేసినట్లు తెలుస్తోంది. ఇందులో భారతీయ ఏజెంట్ల ప్రమేయం లేదని పోలీసులు స్పష్టం చేశారు. కిడ్నాపర్లు బాధిత కుటుంబాన్ని సంప్రదించి.. రూ.2 కోట్లు డిమాండ్ చేశారన్నారు. స్థానిక కలెక్టర్ ప్రజాపతికి ఈ విషయాన్ని వెల్లడించారు. దీన్ని విదేశాంగ మంత్రిత్వశాఖ దృష్టికి తీసుకెళ్లామని కలెక్టర్ పేర్కొన్నారు. ఆ కుటుంబాన్ని క్షేమంగా తిరిగి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ ఘటనపై భారత విదేశాంగశాఖ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు.





### సత్యం, అహింస ఆయుధాలుగా

# బీజేపీ, మోదీని ఓడిస్తాం

- శాంతియుత పంథాలో పోరాటం
- ఓట్ చోర్ మహా ధర్నాలో రాహుల్‌గాంధీ
- బీజేపీ గెలుపునకు ఓట్ చోరీయే కారణం: ప్రియాంకగాంధీ

న్యూఢిల్లీ: రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ 'ఓట్ చోర్, గద్దీ ఛోడ్' మహా ధర్నా ప్రారంభమైంది. ఎన్నికల్లో ఓట్ల చోరీ, ఓటర్ల జాబితా సవరణల్లో అక్రమాలు, ఈసీ-బీజేపీ కుమ్మక్కు ఆరోపణలపై కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలోని చారిత్రక రామ్‌లీలా మైదానంలో ఆదివారం ఈ మహా ధర్నా నిర్వహించింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా తదితర జాతీయ నేతలు ఈ మహాధర్నాలో పాల్గొన్నారు. సత్యం, అహింస ఆయుధాలుగా మోదీని, అమిత్‌షాను ఓడిస్తామని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ అన్నారు. సత్యం గెలవడానికి సమయం పట్టవచ్చు కానీ, అంతిమ విజయం మాత్రం సత్యానిదేనని అన్నారు. సత్యాహింసలతో తాము పనిచేస్తామని చెప్పారు. ఈసీ అనేది దేశానికే ఈసీ అని, మోదీకి పరిమితం కాదని, ఆ విషయం ఈసీ గుర్తించాలని అన్నారు. ప్రజాస్వామ్య విలువలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ కలిసి పనిచేస్తున్నాయని ఆరోపించారు. ఎన్నికల కమిషన్‌కు ఇమ్యూనిటీ కల్పిస్తూ ప్రధానమంత్రి మోదీ చట్టం తెచ్చారని, భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ చట్టాన్ని మార్చి అవసరమైతే ఎన్నికల కమిషనర్లపై చర్యలు తీసుకుంటుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ శాంతియుత, ప్రజాస్వామ పంథాలోనే పోరాటం సాగిస్తుందన్నారు. ప్రపంచం సత్యం వైపు చూడదని, అధికారం వైపు చూస్తుందని, అధికారం ఉన్నవాడినే గౌరవిస్తుందని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చెబుతున్నారని రాహుల్ విమర్శించారు. ఇది మోహన్ భగవత్ ఆలోచన అని, ఆర్ఎస్ఎస్ ఐడియాలజీ అని చెప్పారు. ఐడియాలజీ ఆఫ్ ఇండియా, ఐడియాలజీ ఆఫ్ హిందూయిజం తమ సిద్ధాంతమని అన్నారు. ప్రపంచంలోని ప్రతి మతం సత్యమే ప్రధానమని చెబుతుందన్నారు. సత్యానికే అర్థమే లేదని, అధికారమే కీలకమని మోహన్ భగవత్ అంటున్నారని విమర్శించారు. 'సత్యాన్ని ఆచరిస్తూ, సత్యానికి అంటిపెట్టుకుని ఉంటే నరేంద్ర మోదీని, అమిత్‌షాను, ఆర్ఎస్ఎస్ ప్రభుత్వాన్ని ఇండియా నుంచి తొలగించవచ్చని ఈ సభావేదిక నుంచి తెలియజేస్తున్నాను' అని అన్నారు.

**ప్రియాంక గాంధీ సంచలన వ్యాఖ్యలు**

బీజేపీ ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్రమోదీపై ఏఐసీసీ జనరల్ సెక్రటరీ ప్రియాంక గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ఓట్లను చోరీ చేసి గెలుస్తోందని షాకింగ్ కామెంట్స్ చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైనదని వ్యాఖ్యానించారు. ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ 'ఓట్ చోర్, గద్దీ ఛోడ్'పై మహా ధర్నా నిర్వహించింది. ఈ ధర్నాలో పాల్గొని ప్రసంగించారు. కర్ణాటక, మహారాష్ట్ర, హర్యానా, బీహార్‌లో ఓటు చోరీ జరిగిందని ఆరోపించారు. ఓటుకు రూ.10 వేలు ఇస్తుంటే ఎన్నికల సంఘం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రధాని మోదీ ప్రజల ఆత్మవిశ్వాసం కోల్పోయారని ఆక్షేపించారు. మోదీ తప్పు చేశారు కాబట్టే పార్లమెంట్‌లో తాము మాట్లాడుతుంటే తమ కళ్లలోకి కళ్లు పెట్టి కూడా చూడలేరని విమర్శించారు ప్రియాంక గాంధీ. ప్రజలకు మోదీ, అమిత్ షాలపై నమ్మకం పోయిందని ఎద్దేవా చేశారు. దేశం ఐక్యంగా ఉండటం, న్యాయం కోసం రాహుల్‌గాంధీ 8 వేల కిలోమీటర్ల పాదయాత్ర చేశారని వివరించారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఈ వయసులో కూడా ప్రజల కోసం పోరాడుతున్నారని చెప్పుకొచ్చారు. ఓట్ల రక్షణ, రాజ్యాంగ, ప్రజాస్వామ్య రక్షణ కోసం తాము పోరాడుతామని పేర్కొన్నారు.

# రూ.92 కోట్ల విలువైన నక్సల్ ఆస్తుల జప్తు

ఢిల్లీ, రాయపూర్: వచ్చే ఏడాది నాటికి దేశాన్ని నక్సల్ రహితంగా మార్చాలన్న లక్ష్యంతో వివిధ దర్యాప్తు సంస్థలు సంయుక్తంగా జరిపిన దాడుల్లో రూ.92 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసినట్లు కేంద్రం ప్రకటించింది. ఈ చర్యల ద్వారా నక్సలైట్ల ఆర్థిక మూలాలను దెబ్బతీశామంది. వారి సమాచార నెట్వర్క్‌పై కఠినమైన నియంత్రణ చర్యలు తీసుకోవడంతో 'అర్బన్ నక్సలైట్లపై మానసికంగా తీవ్ర ప్రభావం చూపగలిగామని ప్రకటనలో పేర్కొంది. దీని ప్రకారం...జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) రూ. 40 కోట్లు, రాష్ట్ర అధికారులు రూ.40 కోట్లు, ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) రూ.12 కోట్ల విలువైన ఆస్తులను జప్తుచేశాయి. 2014లో 126 జిల్లాలు నక్సల్ ప్రభావిత ప్రాంతాలుగా ఉండగా... 2025 నాటికి కేవలం 11 జిల్లాలే మిగిలాయి. ఈ ఏడాది సుమారు 317 మంది నక్సలైట్లు అంతమయ్యారు. 862 మంది అరెస్టు కాగా మరో 1,973 మంది తుపాకులను వదిలి లొంగిపోయారు. 2014 వరకు కేవలం 66గా ఉన్న పటిష్ట పోలీస్ స్టేషన్ల సంఖ్య పదేళ్లల్లో 586కు పెరిగాయి. అదేవిధంగా నక్సలైట్ల ప్రభావిత ప్రాంతాల్లో కేంద్రం అభివృద్ధి పనులు కూడా చేపట్టింది. రూ.20,815 కోట్ల విలువచేసే 17,589 కి. మీ రోడ్లు వేయించింది.



వివిధ ప్రాంతాల్లో బ్యాంకులు, పోస్టాఫీసులు, మొబైల్ టవర్ల నిర్మాణం చేపట్టారు.

**అది విషపూరితమైన పాము లాంటిది**

నక్సలిజం వల్ల అటు ఆయుధాలు చేతబానిన వారికి గానీ.. ఇటు భద్రతా సిబ్బందికి గానీ ఎలాంటి ప్రయోజనం లేదని కేంద్ర హోంమంత్రి అమిత వ్యాఖ్యానించారు. నక్సలిజం విషపూరితమైన పాము వంటిదని, దాన్ని అంతం చేసిన తర్వాతే అభివృద్ధిలో కొత్త అధ్యాయం మొదలవుతుందని స్పష్టంచేశారు. వచ్చే ఐదేళ్లలో ఛత్తీస్‌గఢ్‌లోని బస్తరు దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన గిరిజన ప్రాంతంగా తీర్చిదిద్దాలని కేంద్రం నిర్ణయించినట్లు తెలిపారు. జగదల్పూర్ లోని ఇంది రా ప్రియదర్శి స్టేడియంలో నిర్వహించిన 'బస్తర్ ఒలింపిక్స్ 2025' ముగింపు కార్యక్రమంలో అమిత్ షా శనివారం పాల్గొని ప్రసంగించారు.

# విమానంలో అమెరికా మహిళకు అస్వస్థత

విమానంలో అస్వస్థతకు గురైన అమెరికన్ మహిళ ప్రాణాలను కాపాడిన మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ సెక్రటరీ అంజలి నింబాల్కర్‌పై ప్రశంసల వర్షం కురుస్తోంది. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్వయంగా డాక్టర్ అంజలిని సోషల్ మీడియా వేదికగా అభినందించారు. ఆమెది నిస్వార్థ సేవ అని కొనియాడారు. శనివారం గోవా నుంచి ఢిల్లీకి బయలుదేరిన విమానంలో ఈ ఘటన జరిగింది. విమానం బయలుదేరిన కొద్ది సేపటికే ఈ ఘటన జరిగింది. కాలిఫోర్నియాకు చెందిన జెన్నీ అనే



ప్రయాణికురాలు అకస్మాత్తుగా అస్వస్థతకు గురయ్యారు. ఇది గమనించిన అంజలి వెంటనే స్పందించి

**సీపీఆర్‌తో కాపాడిన మాజీ ఎమ్మెల్యే**

ఆమెకు సీపీఆర్ చేశారు. దీంతో ఆమెకు ప్రాణాపాయం తప్పింది. గంటన్నర పాటు అంజలి ప్రయాణికురాలి పక్కనే ఉంటూ ఆమె ఆరోగ్య పరిస్థితిని కనిపెట్టుకుని ఉన్నారు. ఆమె ఆరోగ్యం నిలకడగా మారేలా చికిత్స అందించారు. ఇక విమానం ఢిల్లీలో ల్యాండయ్యాక ఆమెను ఆసుపత్రికి తరలించారు. అంజలి 2018-23 మధ్య ఖానాపూర్ ఎమ్మెల్యేగా సేవలందించారు.

# ట్రంప్ విధానాలపై తిరుగుబావుటా

- వర్క్ పర్మిట్‌లో మార్పులను సవాల్ చేసిన సెనేటర్లు
- హెచ్1బీ వీసా ఫీజు పెంపుపై 20 రాష్ట్రాల న్యాయపోరాటం



వాషింగ్టన్: విదేశీ ఉద్యోగులు, వస్తువులపై ఎడాపెడా ఆంక్షలు, సుంకాలు విధిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై ఆ దేశంలోని కాంగ్రెస్ సభ్యులు తిరుగుబాటు మొ దలుపెట్టారు. హెచ్1బీ వీసాదారుల జీవిత భాగస్వాములకు ఉన్న ఆటోమేటిక్ వర్క్ పర్మిట్ రెన్యూవల్ అవకాశాన్ని ట్రంప్ ప్రభుత్వం గత అక్టోబరు 30న రద్దు చేసింది. శరణార్థుల జీవిత భాగస్వాములతోపాటు కొన్నిరకాల హెచ్1బీ వీసాదారుల విషయంలో యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్‌సీఐఎస్) ఈ నిర్ణయం తీసుకుంది. అంతకుముందు హెచ్1బీ వీసాదారుల జీవి త భాగస్వాములు వర్క్ పర్మిట్ రెన్యూవల్ కోసం చట్టబద్ధంగా గడువులోపు దరఖాస్తు చేసుకుంటే ఎలాంటి దర్యాప్తు, పరిశీలనలు లేకుండా రెన్యూవల్ అయ్యేది. ఈ విధానాన్ని ట్రంప్ ప్రభుత్వం రద్దుచేసింది. ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ కాలిఫోర్నియా సెనేటర్ అలెక్స్ పదిల్లా, మరో 9మంది కలిసి సెనేట్ (ఎగువసభ)లో కాంగ్రెషనల్ రివ్యూ యాక్ట్ (సీఆర్ఏ) తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ చట్టం ప్రకారం అధ్యక్షుడి నిర్ణయాలను సమీక్షించే అధికారం సభకు ఉంటుంది. 'అధ్యక్షుడి నిర్ణయం వల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థ మొత్తం అస్తవ్యస్తంగా మారింది. దేశానికి ఎంతో సేవ చేస్తున్న ఉద్యోగులు నాశనమవుతున్నారు' అని అలెక్స్ పదిల్లా పేర్కొన్నారు.

**హెచ్1బీ వీసా ఫీజు పెంపుపై న్యాయపోరాటం**

విదేశీ వృత్తి నిపుణులకు ఇచ్చే హెచ్1బీ వీసాల ఫీజును గత సెప్టెంబరు 21నుంచి ట్రంప్ ప్రభుత్వం ఏకంగా లక్ష డాలర్ల (దాదాపు రూ.90 లక్షలు)కు పెంచిన విషయం తెలిసిందే. అంతకుముందు అది 2 వేల నుంచి 5వేల డాలర్ల మధ్య ఉండేది. ట్రంప్ నిర్ణయంతో అమెరికాకు అవసరమైన విదేశీ వృత్తి నిపుణులు అక్కడికి వెళ్లలేని పరిస్థితి వచ్చింది. దీంతో ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ కాలిఫోర్నియా రాష్ట్రం నేతృత్వంలో 20రాష్ట్రాలు కలిసి బోస్టన్ ఫెడరల్ కోర్టులో కేసు వేసి న్యాయపోరాటానికి దిగాయి. 'ట్రంప్ నిర్ణయం వల్ల అమెరికాకు కీలకమైన టీచర్లు, వైద్యులు, పరిశోధకులు, నర్సులు తదితర విభాగాల్లో నిపుణులైన విదేశీ ఉద్యోగుల కొరత ఏర్పడింది' అని కాలిఫోర్నియా అటార్నీ జనరల్ రాబ్ బొంటా ఆరోపించారు. భారతీయ వస్తువులపై ట్రంప్ 50 శాతం ప్రతీకార సుంకాలు విధించిన విషయం తెలిసిందే. వీటిని వెంటనే ఉపసంహరించుకోవాలని హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్(దిగువ సభ)లో డెమోక్రాటిక్ సభ్యులు తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.



## కాల్పుల విరమణ లేదన్న థాయ్‌లాండ్

ఎన్నో యుద్ధాలను ఆపానని తరచూ చెప్పుకునే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు తాజాగా షాక్ తగిలింది. ట్రంప్ ప్రకటించినట్టు కాంబోడియాతో తమకు ఎలాంటి కాల్పుల విరమణ ఒప్పందం కుదరలేదని థాయ్‌లాండ్ ఆపద్ధర్మ ప్రధాని అనుటిన్ చర్న్‌విరకుల్ స్పష్టం చేశారు. కాల్పుల విరమణ జరిగిందని ట్రంప్ ఎక్స్ వేదికగా ప్రకటించాక ప్రధాని ఈ స్టేట్‌మెంట్ ఇచ్చారు. థాయ్‌లాండ్, కాంబోడియా మధ్య గత కొన్ని రోజులుగా సరిహద్దు వెంబడి ఉద్రిక్తతలు నెలకొన్నాయి. శనివారం సరిహద్దు వెంబడి థాయ్‌లాండ్ వైమానిక దాడులు జరపకగా కాంబోడియా ఇందుకు ప్రతిగా రాకెట్ దాడులు చేసింది. ఈ దాడుల్లో ఇద్దరు థాయ్‌పౌరులు మరణించినట్టు ప్రభుత్వం పేర్కొంది. అయితే, ట్రంప్ చెప్పినట్టు తమ మధ్య ఎలాంటి కాల్పుల విరమణ జరగలేదని థాయ్ ప్రధాని స్పష్టం చేశారు. జూలైలో ఇరు దేశాల మధ్య సరిహద్దు ఘర్షణలు మొదలైన విషయం తెలిసిందే. ఆ తరువాత ట్రంప్ జోక్యంతో ఇరు దేశాలు పరస్పర దాడులను తాత్కాలికంగా ముగించాయి. కొన్ని నెలల పాటు శాంతి నెలకొన్నా మళ్లీ డిసెంబర్ 7న ఘర్షణలు భగ్గుమన్నాయి. ఈ ఘర్షణల్లో ఇద్దరు థాయ్ సైనికులు కన్నుమూశారు. గత వారం రోజుల్లో పరస్పర దాడులు పెరగడంతో 24 మందికి పైగా జనాలు కన్నుమూశారు. సరిహద్దు ప్రాంతాల్లోని దాదాపు 5 లక్షల మంది నిర్వాసితులుగా మారారు. ఈ క్రమంలో శుక్రవారం ట్రంప్ మరోసారి కాల్పుల విరమణను ప్రకటించారు. కానీ ఈ స్టేట్‌మెంట్‌పై ఇరు దేశాల నుంచి ఆశించిన స్పందన కరువైంది. స్థానిక పరిస్థితులను ట్రంప్ ప్రకటన సరిగా ప్రతిబింబించలేదని థాయ్‌లాండ్ విదేశాంగ శాఖ మంత్రి అన్నారు. కాంబోడియా కూడా ట్రంప్ ప్రకటనపై స్పందించకపోవడం గమనార్హం.

## దక్షిణాఫ్రికాలో భారత సంతతి వ్యక్తి మృతి

దక్షిణాఫ్రికాలోని న్యూ అహోబిలం దేవాలయం కూలడంతో నలుగురు మృతిచెందారు. మృతుల్లో భారత సంతతి వ్యక్తి కూడా ఉన్నారు. క్వాజులు–నటాల్ ప్రాంతంలో శుక్రవారం ఈ ప్రమాదం సంభవించింది. నాలుగు అంతస్తుల మేర ఉన్న దేవాలయంలో విస్తరణ పనులు జరుగుతున్న సమయంలో ఈ దుర్ఘటన జరిగింది. టెంపుల్ ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు విక్కీ జయరాజ్ పాండే మరణించినట్టు అక్కడి మీడియాలో కథనాలు వెలువడ్డాయి.

# ఆస్ట్రేలియా బాండి బీచ్‌లో కాల్పులు

- 10 మంది మృతి



ఆస్ట్రేలియా(లోని సిడ్నీ నగరంలో ఉన్న ప్రఖ్యాత బాండి బీచ్ వద్ద కాల్పులు ఘటన జరిగింది. ఈ ఘటనలో 10 మంది మృతి చెందినట్లు సమాచారం. పోలీసులు వెంటనే స్పందించి ఇద్దరు అఘంతకులను అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తుంది. కాల్పుల ఘటన అనంతరం ఆ ప్రాంతాన్ని పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ప్రజలను సురక్షిత ప్రాంతానికి వెళ్లాల్సిందిగా సూచించినట్లు న్యూ సౌత్ వెల్స్ పోలీసులు సోషల్ మాధ్యమంలో ప్రకటించారు. బాండి బీచ్‌లో హనుక్కా ఉత్సవం సందర్భంగా ఈ దారుణ ఘటన జరిగినట్లు తెలుస్తుంది. ఈ కాల్పుల్లో మృతుల సంఖ్యపై ఇంకా స్పష్టత రాలేదని.. ప్రస్తుతం 10 మంది మృతిచెందినట్లుగా గుర్తించామని పోలీసులు తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. సంఘటనా స్థలంలో రెస్క్యూ టీమ్‌తో పాటు పెద్దఎత్తున అంబులెన్స్, మెడికల్ సిబ్బంది మోహరించారు. దాడికి పాల్పడిన దుండగుల నుంచి మరింత సమాచారం రాబడుతున్నామని తెలిపారు.

# అమెరికా యూనివర్సిటీలో కాల్పుల ఘటన

- ఇద్దరి మృతి, 8 మందికి గాయాలు

అమెరికాలోని బ్రౌన్ యూనివర్సిటీలో శనివారం షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. ఫిజిక్స్, ఇంజనీరింగ్ విభాగాలు ఉన్న బారస్ అండ్ హోలీ భవనంలో గుర్తు తెలియని వ్యక్తి కాల్పులకు తెగబడ్డాడు. ఈ ఘటనలో ఇద్దరు మరణించగా 8 మంది గాయాలపాలయ్యారు. ముదురు రంగు దుస్తులు ధరించిన ఓ వ్యక్తి ఈ దారుణానికి పాల్పడ్డాడని పోలీసులు తెలిపారు. విద్యార్థులు పరీక్ష రాస్తున్న సమయంలో నిందితుడు కాల్పులకు తెగబడటంతో ఒక్కసారిగా కలకలం రేగింది. ఈ విషయమై పోలీస్ విభాగం డిప్యూటీ చీఫ్ టిమోతీ ఓహారా స్పందించారు. నిందితుడు భవనాన్ని వీడుతున్న వైనాన్ని కొందరు గుర్తించారని తెలిపారు. నిందితుడి కోసం తీవ్రంగా గాలిస్తున్నామని తెలిపారు. ఘటనపై మేయర్ బెయిలీ కూడా స్పందిస్తూ యూనివర్సిటీ పరిసరాలలోని జనాలు బయటకు రావొద్దని హెచ్చరించారు. ఇక ఈ ఘటనలో 8 మంది గాయాలపాలయినట్టు కూడా మేయర్ తెలిపారు. అయితే, బాధితుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని అన్నారు. అయితే, మృతులు విద్యార్థులా? కాదా? అన్న విషయాలను మాత్రం ఇంకా వెల్లడించలేదు. ఈ ఘటనపై స్టూడెంట్స్ కూడా స్పందించారు. నిందితుడు తుపాకీ పట్టుకుని యూనివర్సిటీలో సంచరిస్తున్నాడని తెలియగానే తాము అప్రమత్తమయ్యామని చెప్పారు. కొందరు మంచాల కింద దాక్కోగా మరికొందరు తమ గదులకు తలుపులేసుకున్నారు. ఇక ఈ ఘటనపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, స్పందించారు. ఎఫ్‌బీఐ ఘటనపై దృష్టిసారించిందని చెప్పారు.




# రూ.1404 కోట్ల లంచాలు..చైనా అధికారికి మరణశిక్ష అమలు

అవినీతి, అక్రమాలకు పాల్పడి రూ.1404 కోట్లు కొల్లగొట్టిన ఓ చైనా బ్యాంకింగ్ అధికారికి అక్కడి ప్రభుత్వం తాజాగా మరణశిక్షను అమలు చేసింది. కింది కోర్టు విధించిన మరణశిక్షను ఇటీవల సుప్రీం కోర్టు కూడా సమర్థించడంతో ప్రభుత్వం తాజాగా తీర్పును అమలు చేసింది. చైనా ఆర్థిక సంస్థలు, ఇతర ప్రభుత్వ రంగం సంస్థల్లో అవినీతిని రూపుమాపేందుకు చైనా పెద్ద ఎత్తున ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో చైనా హావరాంగ్ ఇంటర్నేషనల్ హోల్డింగ్స్‌కు చెందిన సీనియర్ ఎగ్జిక్యూటివ్ బాయ్ టియాన్‌హుయా అవినీతి బయటపడింది. ఉన్నతాధికారి అయిన ఆయన తన అధికారాన్ని దుర్వినియోగపరుస్తూ సుమారు రూ. 1404 కోట్లు దండుకున్నట్టు దర్యాప్తులో తేలింది. ఈ కేసుకు సంబంధించి గతేడాది మే నెలలో ఇంటర్మీడియట్ పీపుల్స్ కోర్టు మరణ శిక్ష విధించింది. బాయ్ అసాధారణ రీతిలో లంచాలు పుచ్చుకున్నాడని కోర్టు ఈ సందర్భంగా అభిప్రాయపడింది. ఆయన అవినీతి సమాజంపై తీవ్ర ప్రభావం చూపిందని చెప్పింది. జాతీయ ప్రయోజనాలను కూడా బాయ్ పణంగా పెట్టాడని తెలిపింది. ఆయనకు అత్యంత కఠినమైన శిక్షే తగినదని స్పష్టం చేసింది. ఈ తీర్పుతో సుప్రీం పీపుల్స్ కోర్టు కూడా ఏకీభవించింది. ఆయన అవినీతికి



సంబంధించి దర్యాప్తులో స్పష్టమైన ఆధారాలు వెలుగు చూశాయని పేర్కొంది. తీర్పు సబబేనని పేర్కొంది. చైనా మీడియా ప్రకారం, చైనా హువరాంగ్ ఇంటర్నేషనల్ హోల్డింగ్స్‌లో బాయ్ 2014–18 మధ్య కాలంలో జనరల్ మేనేజర్‌గా పనిచేశారు. ఈ సమయంలో వివిధ ప్రాజెక్టులకు నిధుల మంజూరుకు సంబంధించి భారీగా లంచాలు పుచ్చుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఆయన ఆస్తులను కూడా స్వాధీనం చేసుకుంది. మరణశిక్ష అమలుకు ముందు బాయ్ తన కుటుంబసభ్యులను చివరిసారిగా కలుసుకున్నారు. అయితే, ఏ విధానంలో మరణ శిక్ష అమలు చేశారన్న విషయాన్ని మాత్రం ప్రభుత్వం వెల్లడించలేదు. ఇక ఈ ఉదంతం అంతర్జాతీయంగా కూడా సంచలనానికి తెరతీసింది.




## ధర్మశాలలో

# టీమిండియా సునాయాస విజయం

**- మూడో టీ 20లో సమష్టిగా రాణించిన బౌలర్లు**
**- 117 పరుగులకే దక్షిణాఫ్రికా ఆలౌట్**
**- స్వల్ప లక్ష్యాన్ని 3 వికెట్లు కోల్పోయి ఊదేసిన భారత్**
**- ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 2-1 ఆధిక్యం**

ధర్మశాల వేదికగా ఆదివారం జరిగిన మూడో టీ-20లో భారత జట్టు సమష్టిగా రాణించి దక్షిణాఫ్రికాను చిత్తు చేసింది. బౌలర్లు, బ్యాటర్లు అద్భుతంగా రాణించారు. దక్షిణాఫ్రికా నిర్దేశించిన స్వల్ప స్కోరును టీమిండియా బ్యాటర్లు సునాయాసంగా ఛేదించారు. టీమిండియా కేవలం మూడు వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. ఏకంగా 7 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికాను ఓడించి ఐదు టీ-20ల సిరీస్‌లో 2-1తో ఆధిక్యంలోకి వెళ్లింది.

దక్షిణాఫ్రికా విధించిన 118 పరుగుల లక్ష్యాన్ని భారత్ 15.5 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి ఛేదించింది. టీమిండియా ఓపెనర్లు శుభారంభం అందించారు. ఇన్నింగ్స్ తొలి బంతికే సిక్సుతో ఖాతా తెరచిన అభిషేక్ శర్మ.. 18 బంతుల్లో 35 పరుగులు చేసి ఔటయ్యాడు. శుభ్‌మన్ గిల్ (28), తిలక్ వర్మ (25 నాటౌట్), సూర్యకుమార్ యాదవ్ (12), శివమ్ దూబె (10 నాటౌట్) పరుగులు చేశారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో లుంగీ ఎంగిడి, మార్కో యాన్సెన్, కోర్బిన్ బాష్ తలో వికెట్ తీశారు.

అంతకు ముందు టాస్ గెలిచిన టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ బౌలింగ్ ఎంచుకోవటంతో దక్షిణాఫ్రికా జట్టు బ్యాటింగ్‌కు దిగింది. కెప్టెన్ నమ్మకాన్ని నిలబెడుతూ టీమిండియా బౌలర్లు సమష్టిగా రాణించి దక్షిణాఫ్రికాను తక్కువ స్కోరుకే కట్టడి చేశారు. భారత బౌలర్ల ధాటికి దక్షిణాఫ్రికా బ్యాటర్లు చేతులెత్తేశారు. ఏకంగా 8 మంది బ్యాటర్లు సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితమయ్యారు.

హర్షిత్, అర్ష్‌దీప్ ధాటికి దక్షిణాఫ్రికా 7 పరుగులకే మూడు టాపార్డర్ వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడగా ఒక పక్క వికెట్లు పడుతున్నప్పటికీ ఐడెన్ మార్‌క్రమ్ (61) మాత్రం ఒంటరి పోరాటం చేశాడు. డోనావన్ (20), నోకియా (12) మాత్రమే రెండంకెల స్కోరు చేశారు. చివరికి దక్షిణాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 117 పరుగులకు ఆలౌటైంది. టీమిండియా బౌలర్లలో హర్షిత్ రాణా, కుల్‌దీప్ యాదవ్, అర్ష్‌దీప్, వరుణ్ చక్రవర్తి రెండేసి వికెట్లు దక్కించుకున్నారు. హార్దిక్ పాండ్యా, శివమ్ దూబె ఒక్కో వికెట్ పడగొట్టారు.

## అండర్-19 ఆసియా కప్..

# భారత్ చేతిలో పాక్ చిత్తు




అండర్-19 ఆసియా కప్‌లో భారత్ వరుసగా రెండో విజయం అందుకుంది. ఆదివారం చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో యువ భారత్ 90 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. వర్షం కారణంగా మ్యాచ్‌ను 49 ఓవర్లకు కుదించారు. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 46.1 ఓవర్లలో 240 పరుగులకు ఆలౌటైంది. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన పాకిస్థాన్.. భారత బౌలర్ల ధాటికి 41.2 ఓవర్లలో 150 పరుగులకే ఆలౌటైంది. హుజైపా అహ్సాన్ (70, 83 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్ లు) మాత్రమే రాణించాడు. ఫర్హాన్ యూసుఫ్ (23), ఉస్మాన్ ఖాన్ (16) మినహా మిగతా బ్యాటర్లు తక్కువ స్కోరుకే వెనుదిరిగారు. భారత బౌలర్లలో దీపేశ్ దేవేంద్రన్ 3, కాన్షిక్ చౌహాన్ 3, కిషన్ కుమార్ సింగ్ 2, ఖిలాన్ పటేల్, వైభవ్ సూర్యవంశీ ఒక్కో వికెట్ పడగొట్టారు. బ్యాటింగ్‌లో 46 (46 బంతుల్లో) పరుగులు చేసి, అనంతరం బౌలింగ్‌లో మూడు వికెట్లు పడగొట్టిన కనిష్క్ చౌహాన్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ పురస్కారం దక్కింది.

భారత బ్యాటర్లలో అరోన్ జార్జి (85, 88 బంతుల్లో, 12 ఫోర్లు, 1 సిక్స్), కాన్షిక్ చౌహాన్ (46: 46 బంతుల్లో, 2 ఫోర్లు, 3 సిక్సు), ఆయుష్ మాత్రే (38: 25 బంతుల్లో, 4 ఫోర్లు, 3 సిక్సులు) రాణించారు. అభిజ్ఞాన్ కుందు (22) పరుగులు చేశాడు. యూఏఈతో మ్యాచ్‌లో సూపర్ సెంచరీ చేసిన వైభవ్ సూర్యవంశీ (5) ఈ మ్యాచ్‌లో విఫలమయ్యాడు. పాక్ బౌలర్లలో మహ్మద్ సయ్యమ్ 3, అబ్దుల్ సుభాన్, నికబ్ సాఫిక్ చెరో రెండు, అహ్మద్ హుస్సేన్, అలీ రజా చెరో వికెట్ తీసుకున్నారు.

### నో హ్యాండ్ షేక్..

కాగా ఈ మ్యాచులోనూ 'నో హ్యాండ్ షేక్' ఘటన పునరావృతం అయింది. పహల్గాం దాడి తర్వాత భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రతరమైన విషయం తెలిసిందే. దీంతో పాకిస్థాన్ ఆటగాళ్లతో మ్యాచ్‌ల సందర్భంగా భారత ఆటగాళ్లు కరచాలనం చేయకూడదని బీసీసీఐ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. కొన్ని నెలల క్రితం జరిగిన ఆసియా కప్‌లో సైతం పాకిస్తాన్‌తో మ్యాచ్ సందర్భంగా టీమిండియా ఆటగాళ్లు షేక్ హ్యాండ్ ఇవ్వడానికి విముఖత చూపించారు. భారత్ ట్రోఫీ గెలిచినప్పటికీ.. పీసీబీ ప్రెసిడెంట్ నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీ కూడా తీసుకోలేదు. ఇదే విధానాన్ని యువ భారత్ ఈ అండర్ 19 టోర్నీలోనూ కొనసాగించింది. అయితే భారత ఆటగాళ్లు పాక్ క్రికెటర్లతో కరచాలనం చేసేలా చూడాలని బీసీసీఐను ఐసీసీ అభ్యర్థించినట్లు సమాచారం. కానీ ఐసీసీ మాత్రం నిర్ణయాన్ని బీసీసీఐకే వదిలేసినట్లు తెలుస్తోంది. దీంతో టాస్ సమయంలో భారత కెప్టెన్ ఆయుశ్ మాత్రే, పాక్ కెప్టెన్ ఫర్హాన్ యూసఫ్‌కు షేక్ హ్యాండ్ ఇవ్వలేదు.

# యశస్వి మెరుపు సెంచరీ

## హర్యానాపై ముంబయి గెలుపు




యశస్వి జైశ్వాల్ అద్భుత శతకంతో మెరవటంతో సయ్యద్ ముస్తాక్ ఆలీ టోర్నీ సూపర్ లీగ్ మ్యాచ్‌లో హర్యానాపై ముంబయి ఘన విజయం సాధించింది. పుణె వేదికగా ఆదివారం జరిగిన గ్రూప్ -బీ మ్యాచ్‌లో టాస్ ఓడి ముందు బ్యాటింగ్ చేసిన హర్యానా నిర్ణీత 20 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 234 పరుగుల భారీ స్కోరు చేసింది. ఈ భారీ లక్ష్యాన్ని ముంబయి 17.3 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి ఛేదించింది.

హర్యానా ఇన్నింగ్స్‌లో కెప్టెన్, ఓపెనర్ అనికేత్ కుమార్ (89, 42 బంతుల్లో, 10 ఫోర్లు, 6 సిక్స్‌లు), నిశాంత్ సింధు (63నాఔట్: 38 బంతుల్లో, 4 ఫోర్లు, 3 సిక్సులు) రాణించారు. సమంత్ జఖర్ (31, 14 బంతుల్లో, 2 ఫోర్లు, 3 సిక్సులు) రిటైర్డ్ ఔట్‌గా వెనుదిరిగాడు. సుమిత్ కుమార్ (16 నాటౌట్, 4 బంతుల్లో, 4 ఫోర్లు) తాను ఎదుర్కొన్న నాలుగు బంతులను బౌండరీకి తరలించాడు. ముంబయి బౌలర్లలో సాయిరాజ్ పాటిల్ ఒక్కడే 2 వికెట్లు తీసుకున్నారు. మిగతా బౌలర్లు వికెట్లు తీసుకోవడంలో విఫలమయ్యారు.

అనంతరం భారీ లక్ష్యఛేదనకు ముంబయి బ్యాటింగ్‌కు దిగగా.. ఇటీవల విశాఖపట్నం వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన మూడో వన్డేలో ఈ ఫార్మాట్లో తన తొలి సెంచరీ సాధించిన యశస్వి జైశ్వాల్ అదే ఫామ్‌ను కొనసాగిస్తూ.. తుఫాన్ ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 48 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశాడు. చివరికి 50 బంతుల్లో 101 పరుగుల (16 ఫోర్లు, 1 సిక్స్) వద్ద ఔటయ్యాడు. సర్ఫరాజ్ ఖాన్ (64: 25 బంతుల్లో, 9 ఫోర్లు, 3 సిక్స్ లు) కూడా వేగంగా పరుగులు రాబట్టాడు. వీరు రెండో వికెట్‌కు కేవలం 37 బంతుల్లోనే 88 పరుగులు జతచేశారు. అజింక్య రహానే (21: 10 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) ఫర్వాలేదనిపించాడు. అంగ్రిష్ రఘువంశీ (7), సూర్యాంక్ షెడ్జే (13), కెప్టెన్ శార్దూల్ ఠాకూర్ (2) బ్యాటింగ్‌లో విఫలమయ్యారు. సాయిరాజ్ పాటిల్ (8 నాటౌట్), అథర్వ అంకోలేకర్ (10 నాటౌట్) పరుగులతో నిలిచారు. దీంతో ముంబయి జట్టు 17.3 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 238 పరుగులు సాధించి 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. హర్యానా బౌలర్లలో సమంత్ జఖర్ 2, అన్షుల్ కాంబోజ్, ఇషాంత్ భరద్వాజ్, సుమిత్ కుమార్, అమిత్ రాణా తలో వికెట్ తీసుకున్నారు.

# హేమంత్ రెడ్డి అజేయ శతకం

## పంజాబ్‌పై ఆంధ్ర అద్భుత విజయం



సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ సూపర్ లీగ్ దశలో ఆంధ్ర తొలి విజయం సాధించింది. గ్రూప్ ఏలో పంజాబ్‌తో పుణే వేదికగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో ఆంధ్రా 5 వికెట్ల తేడాతో గెలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 205 పరుగులు చేసింది. ఈ లక్ష్యఛేదనలో ఆరంభంలో తడబడిన ఆంధ్ర ఆలస్యంగా పుంజుకుని అద్భుత విజయం అందుకుంది. శ్రీకర్ భరత్ (1), అశ్విన్ హెబ్బార్ (4), నితీశ్ కుమార్ రెడ్డి (0) నిరాశపర్చడంతో 12 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. రికీ భుయ్ (15), పైలా అవినాష్ (13) కూడా త్వరగా పెవిలియన్ చేరడంతో 56 పరుగులకు ఐదు వికెట్లు కోల్పోయి ఘోర ఓటమి దిశగా పయనించేట్లు కనిపించింది. కానీ, ఈ దశలో హేమంత్ రెడ్డి (109 నాటౌట్: 53 బంతుల్లో 11 ఫోర్లు, 7 సిక్సులు), ఎసీఎన్వీ ప్రసాద్ (53 నాటౌట్: 35 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్సులు) గొప్పగా పోరాడి జట్టుకు అద్భుత విజయాన్ని అందించారు.

తొలుత పంజాబ్ బ్యాటర్లలో హర్నూర్ సింగ్ (42: 30 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్), అన్మోల్ ప్రీత్ సింగ్ (47: 27 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సులు), సలీల్ అరోడా (42 నాటౌట్: 22 బంతుల్లో 5 ఫోర్లు), రమణ్ దీప్ సింగ్ (43: 18 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సులు) రాణించారు. ప్రభ్‌సిమ్రన్ సింగ్ (20) పరుగులు చేశాడు. ఆంధ్ర బౌలర్లలో నితీశ్ కుమార్ రెడ్డి, సత్యనారాయణ రాజు, సౌరబ్ కుమార్, ప్రద్వీ రాజ్ తలో వికెట్ పడగొట్టారు. ఈ ఇన్నింగ్స్‌తో టీ20ల్లో ఆంధ్ర తరపున అత్యధిక వ్యక్తిగత స్కోరు చేసిన ఆటగాడిగా హేమంత్ రెడ్డి నిలిచాడు. అంతకుముందు ఈ రికార్డు రికీ భుయ్ (108) పేరిట ఉండేది. ఈ మ్యాచ్‌లో హేమంత్ బౌండరీల ద్వారా 86 పరుగులు చేశాడు. దీంతో రికీ భుయ్ (80)ని అధిగమించి టీ20ల్లో ఒక ఇన్నింగ్స్‌లో బౌండరీలతో ఎక్కువ పరుగులు చేసిన ఆంధ్ర ప్లేయర్‌గానూ హేమంత్ నిలిచాడు.





# పదో నెంబర్ జెర్సీ వీరులు..

అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ ముంబయి పర్యటనలో అరుదైన సన్నివేశం చోటుచేసుకుంది. భారత ప్రజలు క్రికెట్ దేవుడిగా పిలిచే సచిన్ టెండూల్కర్, లియోనెల్ మెస్సీ ఒకే వేదికపై కనిపించి క్రీడాభిమానులకు కనువిందు చేశారు. అంతేకాదు వీరిద్దరి జెర్సీ నెంబర్ 10 కావడం విశేషం. ఈ సందర్భంగా వాంఖడే స్టేడియంలో మెస్సీకి సచిన్ ఓ అపురూపమైన కానుక అందించారు. 2011 వరల్డ్‌కప్ ఫైనల్లో తన జెర్సీని మెస్సీకి బహూకరించారు. మెస్సీ కూడా తాను సాకర్ ప్రపంచకప్ గోల్ కొట్టిన ఫుట్‌బాల్‌ను సచిన్‌కు కానుకగా ఇచ్చారు. ఈ ఇద్దరు దిగ్గజాలను చూసి స్టేడియం హోరెత్తింది. తనకు ఈ వేదిక ఎంతో ప్రత్యేకమైందని సచిన్ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# వీరు స్టెప్పేస్తే.. రచ్చ రచ్చే!





అభిమానులను మరింతగా ఆనందపర్చేందుకు పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్, రెబల్‌స్టార్ ప్రభాస్ మాస్ డ్యాన్స్‌లతో వస్తున్నారు. తమ హీరో డ్యాన్స్ వేస్తే థియేటర్లలో అభిమానులు ఆనందంతో రచ్చ రచ్చ చేస్తారు. ఈ విషయంలో ప్రస్తుతం ఈ ఇద్దరు హీరోల ఫ్యాన్స్ కొంత నిరాశగానే ఉంటున్నారు. కొంతకాలంగా పవన్ కళ్యాణ్, ప్రభాస్ సినిమాల్లో డాన్స్‌లకు అంత ప్రాధాన్యత ఇవ్వటం లేదు.

ప్రభాస్ ఎక్కువగా యాక్షన్ సినిమాలతో వస్తున్నాడు. పవన్ కూడా ఏదో ఒక మెసేజ్ ఓరియెంటెడ్, లేదా సీరియస్ కథలతో వస్తున్నాడు. వారి సినిమాల్లో పాటలు ఉంటున్నా పెద్దగా స్టెప్పులు వేసింది లేదు. ఈ క్రమంలో రాబోయే సినిమాల్లో ఈ ఇద్దరు హీరోలు అదరగొట్టే డ్యాన్స్‌లతో వస్తున్నారు. ప్రభాస్.. ది రాజాసాబ్ సినిమాలో 'రెబల్ సాబ్' అంటూ సాగే పాటకు కాలు కదిపి చిందేశాడు. పవన్ కూడా 'ఉస్తాద్ భగత్ సింగ్' లో 'దేఖ్ లేంగే సాలా' సాంగ్‌కి పవన్ వేసిన స్టెప్స్ నెవ్వర్ బిఫోర్ అన్నట్లుగా ఉన్నాయి. పవన్ నిజంగా ఇలాంటి డ్యాన్స్ వేశాడా అని అభిమానులే షాక్ అవుతున్నారు. వీరిద్దరూ తమ అభిమానుల కోసం ఎంతో రిస్క్ చేసి ఈ సాంగ్స్ చేశారు. నిజంగా వీరు స్టెప్పేస్తే భూకంపమే అని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. దీంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుష్‌లో ఉన్నారు. మరి ఈ రెండు సినిమాలతో ఈ ఇద్దరు హీరోలు ఎలాంటి విజయాన్ని అందుకుంటారో చూడాలి.

## పెళ్లి తరువాత తొలిసారి..



టాలీవుడ్ అగ్ర కథానాయిక సమంత – రాజ్ నిడిమోరు పెళ్లి తరువాత తొలిసారిగా ఆదివారం ముంబయి విమానాశ్రయంలో కనిపించారు. వారు విమానాశ్రయం నుండి బయటకు వస్తుండగా తీసిన వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. వీరి వివాహం ఈ నెల 1న జరిగిన సంగతి తెలిసిందే. పెళ్లి అయిన వెంటనే హనీమూన్ ప్లాన్ చేయకుండా తన తాజా చిత్రం 'మా ఇంటి బంగారం' సినిమా షూటింగ్‌లో బిజీ అయ్యారు. ప్రస్తుతం హనీమూన్ ప్లాన్ చేసినట్టున్నారు. ఆ క్రమంలోనే ముంబయి విమానాశ్రయంలో వీరిద్దరూ కెమెరాకు చిక్కారు.

### నాగార్జున వాయిస్ ఓవర్‌తో..

## 'ఇట్లు అర్జున' టీజర్

దర్శకుడు వెంకీ కుడుముల నిర్మిస్తున్న సినిమా టైటిల్ ఆదివారం ఖరారైంది. 'ఇట్లు అర్జున' అని పేరు పెట్టినట్లు చిత్ర బృందం ఆదివారం ప్రకటించింది. ఈ మేరకు ప్రముఖ నటుడు నాగార్జున వాయిస్ ఓవర్‌తో రూపొందించిన టీజర్‌ను విడుదల చేయగా.. అది ఆసక్తిగా సాగింది. అనీశ్ ఈ సినిమాతో హీరోగా పరిచయం అవుతున్నారు. అనస్వర రాజన్ హీరోయిన్. మహేశ్ ఉప్పాల దర్శకత్వం వహిస్తున్నారు. తమన్ సంగీత దర్శకుడు.

తెలుగు సినిమా రంగంలో దర్శకులు నిర్మాతలుగా మారడం కొత్తేమీ కాదు. అలానే యువ దర్శకుడు వెంకీ కుడుముల సైతం ఇప్పుడు నిర్మాత అయ్యారు. వెంకీ కుడుముల.. 'ఛలో', 'భీష్మ', 'రాబిన్ హుడ్' చిత్రాలను డైరెక్ట్ చేయగా.. మొదటి రెండు సినిమాలు మంచి విజయాన్నే అందుకున్నాయి. కానీ 'రాబిన్ హుడ్' పరాజయం పాలైంది. దాంతో ఇప్పుడు ఆయన నిర్మాతగా మారారు. 'వాట్ నెక్స్‌ట్ ఎంటర్‌టైన్‌మెంట్స్' బ్యానర్‌లో



మహేశ్ ఉప్పలను దర్శకుడిగా పరిచయం చేస్తూ వెంకీ కుడుమల ఈ సినిమా నిర్మిస్తున్నారు.

ఇందులో అర్జున పాత్రతో ప్రముఖ పారిశ్రామిక వేత్త, ఎ.ఎం.ఆర్. ఇండియా ఛైర్మన్ మహేష్ రెడ్డి తనయుడు అనీశ్ హీరోగా పరిచయం అవుతున్నాడు. మహేష్ రెడ్డి.. తెలుగులో ఇప్పటికే రెండు సినిమాలను నిర్మించారు. నాగార్జున హీరోగా 'శిరిడి సాయి' మూవీని, ఆ తరువాత 'ఓం నమో వెంకటేశ' మూవీనీ నిర్మించారు. ఈ రెండు సినిమాలకు కె. రాఘవేంద్రరావు దర్శకుడిగా వ్యవహరించారు.

## 'ది ప్యారడైజ్' మేకింగ్ వీడియో




దసరా బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత నేచురల్ స్టార్ నాని మరోసారి డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెలతో జతకట్టారు. వీరిద్దరి కాంబో మరోసారి ప్రేక్షకులను అలరించనుంది. ఈ సూపర్ హిట్ కాంబోలో వస్తోన్న పీరియాడికల్ యాక్షన్ మూవీ 'ది ప్యారడైజ్'. ఈ చిత్రాన్ని సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. సూపర్ హిట్ కాంబో కావడంతో అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఆదివారం దర్శకుడు శ్రీకాంత్ బర్త్ డే కావడంతో మేకర్స్ ప్రత్యేక వీడియోను పంచుకున్నారు. ది ప్యారడైజ్ మేకింగ్ వీడియో రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా బర్త్ డే విషెస్ చెబుతూ ఈ స్పెషల్ వీడియోను విడుదల చేశారు. 'రక్తం పడిన తర్వాత చరిత్ర ఓపెన్ అవుతుంది' అని చెబుతూ.. ఏ ఫ్రేమ్ ఎలా ఉండాలో చూపిస్తూ డైరెక్టర్ కనిపించారు. ఈ మూవీ వచ్చే ఏడాది మార్చి 26న రిలీజ్ కానుంది. ఈ సినిమాను ఏకంగా 8 భాషల్లో విడుదల చేయనున్నారు.



## నువ్వు నాకు నచ్చావ్

### రీ రిలీజ్‌కు సిద్ధం

వెంకటేష్ కెరీర్లో సూపర్ హిట్ చిత్రాల్లో ఒకటైన 'నువ్వు నాకు నచ్చావ్' మరోసారి ప్రేక్షకుల ముందుకు రానుంది. 2001లో విడుదలై ఘన విజయం సాధించిన ఈ చిత్రం కొత్త సంవత్సరంలో పూర్తి సాంకేతిక హంగులతో 4 కే లో రీ రిలీజ్‌కు సిద్ధం అయ్యింది. అయితే ఈసారి ఓ ప్రత్యేకత ఉంది. అప్పట్లో ఈ సినిమా విదేశాల్లో పూర్తి స్థాయిలో విడుదల కాలేదు. ఆ లోటుని తీర్చడం కోసం ఈ సినిమా 2026, జనవరి 1న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. 'నువ్వే కావాలి' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత విజయ భాస్కర్– త్రివిక్రమ్ ఫుల్ జోష్‌తో చేసిన సినిమా ఇది. కోటి సంగీతం, సిరివెన్నెల– భువన చంద్రల సాహిత్యం ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి. హీరోయిన్ ఆర్తి అగర్వాల్ ఇప్పుడు మన మధ్య లేకపోయినా, ఎప్పటికీ గుర్తుండి పోతారు. ప్రకాష్ రాజ్, బ్రహ్మానందం, సునీల్, చంద్రమోహన్, ఎం ఎస్ నారాయణ.. ఇలా చెప్పుకుంటూ పోతే అందరివీ గుర్తుండిపోయే పాత్రలే.

ఈ సినిమా గురించి నిర్మాత 'స్రవంతి' రవికిశోర్ మాట్లాడుతూ 'తెలుగు సినిమా చరిత్రలో ఓ మైలురాయి అయిన 'నువ్వు నాకు నచ్చావ్' ఇప్పుడు 4 కే లో తిరిగి థియేటర్లలోకి వస్తోంది. ఇది కేవలం రీ–రిలీజ్ కాదు. జనవరి 1, 2026 – కొత్త సంవత్సరాన్ని కుటుంబంతో కలిసి నవ్వులు పూయిస్తూ ప్రారంభించడానికి ఇదే సరైన సమయం. 25 ఏళ్లుగా రకరకాల మాధ్యమాల్లో అలరిస్తున్న ఈ సినిమాను ఇప్పుడు థియేటర్లలో సంపూర్ణంగా ఆస్వాదించే అవకాశం వచ్చిందన్నారు.

### ఆరేళ్ల రిలేషన్‌షిప్ తరువాత..

## అర్జున్ రాంపాల్ రెండో పెళ్లి



బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్ మరో పెళ్లికి సిద్ధమయ్యారు. దాదాపు ఆరేళ్ల రిలేషన్‌షిప్ అనంతరం గాబ్రియెల్లా డెమెట్రియాడ్స్‌ను వివాహం చేసుకోనున్నారు. ఈ విషయాన్ని తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో అర్జున్ రాంపాల్ స్వయంగా తెలిపారు. ఇప్పటికే ఎంగేజ్‌మెంట్ అయిందని చెప్పారు. 2019లో మెహర్ జెసియాకు అర్జున్ రాంపాల్ విడాకులిచ్చారు. ఆ తర్వాత నుంచి గాబ్రియెల్లాతో రిలేషన్ కొనసాగిస్తున్నారు. పెళ్లికి ముందే వీరు తల్లిదండ్రులవడం గమనార్హం. వీరికి ఇద్దరు కుమారులు. గతంలో ఓ ఇంటర్వ్యూలో... దేవుడిచ్చిన రెండో అవకాశమంటూ గాబ్రియెల్లాపై ప్రేమను చాటారు అర్జున్. అప్పుడే.. మెహర్‌తో విడాకుల గురించి కూడా స్పందించారు. వైవాహిక జీవితంలోని తప్పులకు పూర్తి బాధ్యత తనదేనని అన్నారు.

గాబ్రియెల్లా ఒక మోడల్, ఫ్యాషన్ డిజైనర్. సౌత్ ఆఫ్రికాలో జన్మించారు. 16 ఏళ్లకే మోడలింగ్ ప్రారంభించిన గాబ్రియెల్లా.. ఆ తర్వాత భారత్‌కు వచ్చింది. పలు మ్యూజిక్ వీడియోల్లో నటించింది. అలా సినిమా అవకాశాలూ దక్కాయి. హిందీ చిత్రం 'ఇష్క్ ఝుమేలా'లో అర్జున్– గాబ్రియెల్లా కలిసి నటించారు. తెలుగులో 'ఊపిరి' సినిమాలో ఫ్రెంచ్ డ్యాన్సర్ జెన్నీగా అలరించింది గ్రాబియెల్లా. వైవిధ్యభరితమైన పాత్రలతో ఆకట్టుకునే అర్జున్ రాంపాల్.. 'భగవంత్ కేసరి'తో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. బిలియనీర్ రాహుల్ సాంఘ్వీగా ప్రతినాయక పాత్రలో మెప్పించారు. బాలీవుడ్ రీసెంట్ హిట్ మూవీ 'దురంధర్' మేజర్ ఇక్బాల్‌గా నటించారు.

## 19 నుంచి ఓటీటీలో 'ప్రేమంటే'

ప్రియదర్శి, ఆనంది జంటగా నటించిన చిత్రం 'ప్రేమంటే'. నవనీత్ శ్రీరామ్ తెరకెక్కించిన రొమాంటిక్ కామెడీ మూవీ ఈ ఏడాది నవంబరులో థియేటర్లలో విడుదలైంది. ఇప్పుడు ఓటీటీ విడుదల తేదీ ఫిక్స్ అయింది. 'నెట్‌ఫ్లిక్స్'లో ఈ నెల 19 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్నీ సోషల్ మీడియా వేదికగా 'నెట్‌ఫ్లిక్స్' సంస్థ ప్రకటించింది. సుమ కనకాల, వెన్నెల కిశోర్, హైపర్ ఆది, తదితరులు కీలక పాత్రల్లో సందడి చేశారు.